


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



దోచుకోవడం మీ నాలెడ్జ్

## ప్రజా సేవ నా నాలెడ్జ్

సంయమనంతో ఉన్నామని
నోరు జారితే ఖబడ్దార్: మంత్రి సవిత

- వివరాలు 10 లో..

# కార్మికులకు లేబర్ అడ్డాలు



- కార్మికుడి కష్టంలాగే రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్నాం
- ఏపీకి పునర్వైభవం తెచ్చేలా సుపరిపాలన
- డిసెంబరునాటికి బందరు పోర్టు పూర్తయ్యేలా కృషి
- పోలవరంతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి నివారణ
- విద్యావ్యవస్థలో సంస్కరణలతో టెన్త్‌లో మెరుగైన ఫలితాలు
- పమిడిముక్కల ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మేడేను పురస్కరించుకుని శ్రమశక్తి పురస్కారాలు అందచేత





- వివరాలు 2 లో..



## గుంటూరు పార్లమెంట్‌నేతల ఆత్మీయ విందు సమావేశం

హాజరైన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్

5

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం

- పేదలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు అందిస్తున్నాం
- రూ.30తో ప్రారంభమైన పెన్షన్ రూ.4000 చేసిన ఘనత చంద్రబాబుదే
- మచిలీపట్నంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

6





7

## కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

భవన నిర్మాణ కార్మికులకు

## కూటమి ప్రభుత్వం అండ

మంత్రి వాసంశెట్టి సుభాష్



10



## అమరావతిలో బసవతారకం ఆస్పత్రి

నిర్మాణ పనులు ప్రారంభించిన బాలకృష్ణ

- వివరాలు 5 లో..



చైతన్యరథం

# కార్మికులకు లేబర్ అడ్డాలు

- కార్మికుడి కష్టంలాగే రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్నాం
- ఏపీకి పునర్వైభవం తెచ్చేలా సుపరిపాలన
- డిసెంబరునాటికి బందరు పోర్టు పూర్తయ్యేలా కృషి
- పోలవరంతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి నివారణ
- విద్యావ్యవస్థలో సంస్కరణలతో టెన్త్‌లో మెరుగైన ఫలితాలు
- పమిడిముక్కల ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మేడేను పురస్కరించుకుని శ్రమశక్తి పురస్కారాలు అందచేత



పామర్రు (చైతన్య రథం): కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో లేబర్ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తొలివిడతలో వివిధ నగరాలు, పట్టణ ప్రాంతాల్లో 15చోట్ల లేబర్ అడ్డాల నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలవద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభకు హాజరైన సీఎం అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను అందజేశారు. అనంతరం ప్రజలను, కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. లేబర్ అడ్డాలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పనిలేని రోజు ఈ కేంద్రాల్లో నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ ఇస్తామని వివరించారు. అత్యాధునిక పనిముట్లతో తొలిదశలో 15 నగరాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేస్తామన్నారు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలుతోపాటు శ్రీసిటీతో పాటు అమరావతిలోనూ కొత్తగా ఈఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. కార్మికుడి కష్టం లాగే రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీకి పునర్వైభవాన్ని తీసుకు వస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలిపిన పేదల రుణం తీర్చుకునేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నామని అన్నారు. తెలుగు దేశం పార్టీ గుర్తులోనే నాగలి, కార్మికుడు, గుడిసె లాంటి చిహ్నాలు ఉన్నాయని.. పసుపు రంగు శుభసూచకమని ఆయన వివరించారు. కార్మికుల పిల్లలూ పరిశ్రమలు స్థాపించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్టు సీఎం తెలిపారు. కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుడి వివాహ ఖర్చుకు రూ.25 వేలు ఇస్తున్నామని.. కార్మికుడి కుమార్తెకు కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. వారికి సంతానం కలిగితే రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామని అన్నారు. సాధారణ మరణానికి రూ.60వేలు... అంత్యక్రియలకు రూ.20 వేలు అందిస్తామన్నారు. వివాదాల పరిష్కారానికి 4 కార్మిక కోర్టులు అందుబాటులో ఉన్నాయన్నారు.

## త్వరలో బందరు పోర్టు కార్యకలాపాలు

ప్రజా ప్రభుత్వం పాలనలో ప్రజల సంతోషాన్ని చూసి కష్టాన్ని మర్చిపోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్ల పంపిణీని భారంగా చూడటం లేదని బాధ్యతగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 62.47 లక్షల మందికి ప్రతీ నెలా అందిస్తున్నామని గడచిన 22 నెలల్లో రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. ప్రతీ నెలా రూ.2,721 కోట్ల చొప్పున ఏడాదికి రూ.33 వేల కోట్లు మేర వ్యయం చేస్తున్నామని దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దమొత్తంలో సంక్షేమం కోసం ఖర్చు చేయటం లేదన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా పోలవరం డయాఫ్రామ్ వాల్ దెబ్బతిందని ప్రస్తుతం వెయ్యి కోట్లతో నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా జిల్లాకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని వివరించారు. 13 ఏళ్ల క్రితం నిర్మించిన పట్టి సీమ ఎత్తిపోతలతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా పంటలు వస్తున్నాయని తెలిపారు. బందరు పోర్టుకు 2014లో భూసేకరణ చేశామని..గత పాలకులు 2019లో టెండర్లు రద్దు చేసి గందరగోళం సృష్టించారని అన్నారు. ప్రస్తుతం బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, ఆఫ్ షోర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌కు బందరు పోర్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్– మచిలీపట్నం హైవే ఎక్స్ ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. భారత్ మాలా పరియోజన కింద కేంద్రం రూ.574 కోట్లతో రోడ్లను విస్తరిస్తోందని అన్నారు. మచిలీపట్నం బైపాస్ రోడ్డు 2 లేన్ల నుంచి 6 లేన్లుగా నిర్మించటంతో పాటు బీచ్ రోడ్డును కూడా విస్తరిస్తున్నామని అన్నారు. విశాఖకు గూగుల్ లాంటి అతిపెద్ద పెట్టుబడి వచ్చిందని త్వరలో రిలయన్స్ కూడా 17 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు.

## గొడ్డలి పార్టీకి మానసిక సమస్యలు

విపక్షంలో ఉన్నది వైసీపీ కాదని గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. నేర ప్రవృత్తిలో ఉన్న వ్యక్తులు రాజకీయాలకు పనికిరారన్నారు. వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉందని.. ప్రజా ధనంతో ప్రజా వేదికను నిర్మిస్తే రెండు గంటల్లో కూల్చేశారని గుర్తు చేశారు. తాము అభివృద్ధి చేస్తే ఆ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక గడచిన 22 నెలలుగా విధ్వంసమైన వ్యవస్థల్ని పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగానే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని... విద్యుత్ ఛార్జీలను పెంచబోమని మరోమారు స్పష్టం చేశారు. గత పాలకులు 9సార్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారన్నారు. ప్రజా ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తోందని.. ప్రజలు ఇచ్చే సహకారమే పెద్ద శక్తిగా సుపరిపాలన అందిస్తున్నట్టు తెలిపారు. పంచాయితీరాజ్‌లో పవన్ కల్యాణ్ మార్పులు తెచ్చారని.. విద్యా వ్యవస్థలో మంత్రి లోకేష్ సంస్కరణలు తెచ్చి పదో తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించేలా చేశారని అన్నారు. ఇక నుంచి ప్రతీ సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలనుంచి సమాచారం అడుగుతామని సీఎం అన్నారు. టీమ్ లీడర్‌గా ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తేనే మొత్తంగా ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు హాజరయ్యారు.




35మంది భవన నిర్మాణ కార్మికులకు పీ-4లో భాగంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును అందించిన సీఎం. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కుమార్ రాజా.




మేడే సందర్భంగా ప్రజావేదిక ప్రాంగణంలో కార్మిక సంక్షేమం, నైపుణ్యం పెంపు అంశాలపై ఏర్పాటుచేసిన స్టాల్స్.






కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం పమిడిముక్కలలో పేదల సేవలో, మేడే కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు పురస్కారాలు అందించి సత్కరించారు.

# గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్



- **సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం**
- **సువెన్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ వెంకట్ జాస్తికి సీఎం అభినందన**

గుడ్లవల్లేరు (చైతన్య రథం): కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను సీఎఐ చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ జీఎన్ రావులతో కలిసి ఐ కేర్ సెంటర్‌ను సీఎం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి ఆస్పత్రులు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు సహకారం అందించిన సువెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ చైర్మన్ జాస్తి వెంకట్‌ను సీఎం అభినందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్న లక్ష్యంతో జాస్తి వెంకట్ ఐ కేర్ సెంటర్‌కు ఆర్థిక సహకారాన్ని అందించారని, ఈ ప్రాంతంలో పేదలకు సైతం ఉత్తమ నేత్ర వైద్యం అందుతుందని సీఎం అన్నారు. ఐ కేర్ సెంటర్‌కు ఏడాదికి 50 వేలమంది అవుట్ పేషెంట్లను పరీక్షించే అవకాశం ఉందని 5 వేల వరకూ శస్త్ర చికిత్సలు నిర్వహించే సామర్థ్యంతో ఏర్పాటు చేయటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో సేవలందిస్తున్న ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లాభాపేక్ష లేకుండా సేవలందిస్తోందని సీఎం కొనియాడారు. ప్రజలకు సంక్షేమం- అభివృద్ధితోపాటు ఆరోగ్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత బడ్జెట్‌కంటే ఈసారి వైద్యారోగ్యానికి రూ.19,305 కోట్లను కేటాయించామని తెలిపారు. కంటి చికిత్సల విషయంలో శ్రద్ధ తీసుకుంటూ ఈ ఏడాది 4 లక్షల కేటరాక్ట్ సర్జరీలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పాఠశాల విద్యార్థులకు కూడా ఐ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులతో మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సీఎం తెలియచేశారు. అంతకు ముందు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు ఐ కేర్ సెంటర్ లోని వివిధ విభాగాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఆస్పత్రిలోని ఆధునాతన కంటి పరీక్షా యంత్రం వద్ద సీఎం కంటిని వైద్యులు పరీక్షించారు. అనంతరం ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ లోని వైద్యులు, సిబ్బందితో పాటు సువెన్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ జాస్తి వెంకట్ కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి గ్రూప్ ఫోటో దిగి ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.











## కార్మిక, కర్షకులకు సీఎం మేడే శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. “వృత్తి ఏదైనా శ్రమించే ప్రతి మనిషికి సమాన గౌరవం ఇవ్వడం మన కర్తవ్యం. అహర్నిశలూ శ్రమిస్తున్న శ్రామికవర్గ హక్కులను గుర్తించే చారిత్రాత్మక దినోత్సవం ఇది. దేశ ఆర్థిక పురోగతికి వెన్నెముక అయిన వ్యవసాయం ముందుకు వెళు తున్నదంటే రైతుల, రైతు కూలీల శ్రమ శక్తే కారణం. కార్మికులు, కర్షకులు కలిసి నడిస్తేనే దేశం ప్రగతి పథంలో ముందుకు వెళుతుంది. అందుకే కార్మిక, కర్షక సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనునిత్యం ప్రణాళికాబద్ధంగా ఆలోచిస్తున్నది. ముందడుగు వేస్తున్నది. కార్మిక లోకం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నది” అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## శ్రమజీవులకు లోకేష్ మేడే శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): సమాజ ప్రగతిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న కార్మిక లోకానికి, శ్రమజీవులకు మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టుపెడుతూ.. “శ్రమతోనే అభివృద్ధి సాధ్యం. శ్రామికుడు లేనిదే ప్రపంచం లేదు. కార్మికుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. వారికోసం అనేక కార్యక్రమాలను రూపొందించి అమలుచేస్తోంది. కార్మికులు గౌరవంగా జీవించాలి. ఇదే ప్రజాప్రభుత్వ సంకల్పమని తెలియజేస్తూ.. శ్రమజీవులందరికీ మరొక్కసారి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు” అని పేర్కొన్నారు.

## విద్యా సంస్కరణల ఫలితమే

**టెన్త్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకి పవన్ శుభాకాంక్షలు**

**కూటమి ప్రభుత్వ సంస్కరణలతో అద్భుత ఫలితాలని వ్యాఖ్య**

అమరావతి (చైతన్య రథం): పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులందరికీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం పైగా మెరుగుపడడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకువస్తున్న సంస్కరణలకు నిదర్శనమన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని, మెగా పేరెంట్ టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు తీసుకువచ్చిన 100 రోజుల ప్రణాళిక వంటివి అద్భుత ఫలితాలకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో గత ఏడాది 72.8 శాతం ఉత్తీర్ణత సాధించగా, అది ఈ ఏడాది 78.39 శాతానికి పెరిగింది.

ఈ అద్భుత విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ అభినందనలు తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం పామర్రు నియోజకవర్గం పమిడిముక్కలలో పర్యటించారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. తలసీమియాతో బాధపడుతోన్న చాగంటిపాటి వివేక్ అనే 13 ఏళ్ల బాలుడుకి రూ.10వేల పింఛను సొమ్ము అందించారు. అతని ఆరోగ్య పరిస్థితులను గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తలసీమియా వ్యాధి కారణంగా నెలకు మూడు నాలుగుసార్లు రక్త మార్పిడి చేయాల్సి వస్తోందని, ఇందుకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకూ ఖర్చవుతోందని వివేక్ కుటుంబ సభ్యులు సీఎంకు దృష్టికి తీసుకొచ్చారు. చదువులోనూ వివేక్ చురుగ్గా ఉంటారని, వ్యాధినుంచి బయటపడేందుకు సాయం అందించాలని సీఎంను కోరారు. వారి విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.





కృష్ణా జిల్లా పమిడిముక్కలలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పమిడిముక్కలలో ఫించన్ల పంపిణీ కార్యక్రమం ముగించుకుని వేరే కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో గ్రామంలో అంగన్వాడీ సెంటర్ కన్పించడంతో ముఖ్యమంత్రి ఆగారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో కాసేపు ముచ్చటించారు. అక్కడ చిన్నారులు పాడిన రైమ్స్ విన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారంపై టీచర్లు, ఆయాలను అడిగి తెలుసుకున్నారు.








మేడే పురస్కరించుకుని కృష్ణా జిల్లా వీరంకిలాకు గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు భవన నిర్మాణ కార్మికులను కలిశారు. కొత్తగా నిర్మిస్తున్న భవనం వద్దకు వెళ్లిన సీఎం అక్కడ పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులను పలకరించారు. తాపీ మేస్త్రీ అల్లా భక్షు, కూలీగా పనిచేస్తున్న మహిళ సుమలతతో మాట్లాడి వారి రోజు వారీ ఉపాధి, కుటుంబ నేపథ్యం, ఇబ్బందులను గురించి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. అనంతరం వారికి మన మిత్ర వాట్సప్ యాప్‌ను ద్వారా అందిస్తున్న పౌరసేవల గురించి వివరించారు. యాప్ ద్వారా కార్మికులకు అందుబాటులో ఉన్న సేవలు, వాటిని ఉపయోగించుకునే తీరును స్వయంగా తెలియచేశారు. అదే భవనంలోని మొదటి అంతస్తులో పని చేస్తున్న రాడ్ బెండింగ్ కార్మికుడు కొండేటి సీమయ్య, సెంట్రింగ్ కార్మికుడు బోలెం శ్రీనివాసరావుతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శ్రీహరిరావు అనే భవన నిర్మాణ కార్మికుడి కుమార్తె మణికొండ అఖిల ఇటీవలే ఓ బిడ్డకు జన్మనివ్వటంతో కార్మికుల సంక్షేమంలో భాగంగా రూ.20వేల చెక్కును ఆమెకు ఆర్థికసాయంగా ముఖ్యమంత్రి అందించారు.









గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు వల్లభనేని బాబూరావును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్న బాబూరావును ఆయన నివాసానికి వెళ్లి సీఎం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచీ పార్టీ బలోపేతానికి బాబూరావు పనిచేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేయడంతోపాటు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా, జడ్పీటీసీగా సేవలందించారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమవ్వడంతో నేడు ఆయన నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం ధైర్యం చెప్పారు.



# గుంటూరు పార్లమెంట్‌నేతల ఆత్మీయ విందు సమావేశం

## హాజరైన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్







అమరావతి (చైతన్య రథం): కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నివాసంలో గుంటూరు పార్లమెంట్‌కు చెందిన ప్రజాప్రతినిధుల ఆత్మీయ విందు సమావేశం జరిగింది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని పెమ్మసాని నివాసంలో జరిగిన విందు భేటీకి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలతోపాటు గుంటూరు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నేతలు చర్చించారు. ప్రజా ప్రభుత్వం 22 నెలల పాలనలోనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయని, తద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతంపైనా నేతలు సమాలోచనలు జరిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత మక్కెన కుమారుడి వివాహ వేడుకలో మంత్రి లోకేష్

మంగళగిరి (చైతన్య రథం): టీడీపీ నేత, గుంటూరు జిల్లా డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కుమారుడి వివాహ వేడుకకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులు మణిశంకర్, వెంకట ఐశ్వర్యలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



# పోలవరం ప్రాజెక్టుపై జలశక్తి శాఖ కార్యదర్శి సమీక్ష




అమరావతి (చైతన్య రథం): పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర జలశక్తిశాఖ కార్యదర్శి కాంతారావు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంనుంచి సీఎస్ సాయిప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు. పోలవరం పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడంపైనా ఆయన సమీక్షిస్తున్నారు. ఎగువ రాష్ట్రాల అభ్యంతరాలు, వాటితో సమన్వయంవంటి అంశాలపై చర్చించారు. రెండో దశ భూసేకరణ, పునరావాస ప్యాకేజీ అమలుపైనా చర్చించినట్టు తెలిసింది. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో 194.6 టీఎంసీ సామర్థ్యంతో నిర్మించే అంశంపైనా చర్చలు సాగినట్టు సమాచారం. భద్రాచలం ముంపుపై వస్తున్న అభ్యంతరాలపైనా చర్చ సాగినట్టు తెలుస్తోంది.

# అమరావతిలో బసవతారకం ఆస్పత్రి

## నిర్మాణ పనులు ప్రారంభించిన బాలకృష్ణ

అమరావతి (చైతన్య రథం): ఏపీ రాజధాని అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణ పనులను హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభించారు. రూ.750 కోట్లతో తుళ్లూరు సమీపంలో ఆస్పత్రి నిర్మాణం చేపడుతున్నారు. దీనికోసం ఏపీ ప్రభుత్వం 21 ఎకరాల భూమిని కేటాయించింది. మొదటి దశలో 500 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వంనుంచి అన్ని అనుమతులు తీసుకొని పనులు ప్రారంభించినట్టు చెప్పారు. అమరావతిలో ఆస్పత్రి సేవల కోసం అందరూ ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. "అంతర్జాతీయ ప్రమాణాలతో లేటెస్ట్ ఎక్విప్మెంట్ ఇక్కడ ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్ బసవతారకం ఆస్పత్రి స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో జూన్ 22న భారీ కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నాం. ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను ఆహ్వానించనున్నాం" అని తెలిపారు.





# 'పవనన్నా.. ఇది మనందరి విజయం'

అమరావతి (చైతన్య రథం): పదవతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ చేసిన ఎక్స్ ట్వీట్‌కు రీట్వీట్ చేస్తూ.. "పవనన్నా ఇది మనందరి విజయం. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ, ప్రభుత్వం సమష్టి కృషి. మీ ప్రోత్సాహం, అందరి సహకారంతో మన విద్యాశాఖను దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుతాను" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.




పామర్రు నియోజకవర్గ పర్యటనలో భాగంగా టీడీపీ శ్రేణులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు.



# పేదల సేవలో కూటమి ప్రభుత్వం

- పేదలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు అందిస్తున్నాం
- రూ.30తో ప్రారంభమైన పెన్షన్ రూ.4000 చేసిన ఘనత చంద్రబాబుదే
- మచిలీపట్నంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి పలువురు లబ్ధిదారులకు పెన్షన్లు అందించారు. రూ.30తో పెన్షన్లు ప్రారంభించి నేడు ఏకంగా రూ.4000కి చేర్చిన ఘనత చంద్రబాబుదే. గతంలో రూ.3000 చేస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చి పేదలను దగా చేశాడు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏప్రిల్ నుండే అమలు చేయడంతో పాటుగా.. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పెన్షన్లు అమలు చేస్తున్నాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కల్పిస్తుందని, అభివృద్ధికి అండగా నిలుస్తున్నాము. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన సాగిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో మోటమర్రి బాబప్రసాద్ గారు, 44వ డివిజన్ ఇంచార్జి మంచాల రాంబాబు గారు, బచ్చుల బోస్ గారు, గొర్రెపాటి గోపీచంద్ గారు, ఇలియాస్ పాషా గారు, బచ్చుల అనిల్ కుమార్ గారు, లోగిశెట్టి స్వామి గారు, కుంచె దుర్గా ప్రసాద్ గారు, మారకాని సమతా కీర్తి గారు, కరెడ్ల సుశీల గారు, దేవరపల్లి అనిత గారు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో 'సంక్షేమ భరోసా'

- పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యం మంత్రి కొలుసు పార్థసారథి
- కారకంపాడులో స్వయంగా పింఛన్ల పంపిణీ... లబ్ధిదారులతో ముఖాముఖి



మొవ్వ (చైతన్యరథం): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడు గ్రామంలో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల పెంపుపై నిర్ణయం తీసుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధిక పింఛను ఇస్తున్న రాష్ట్రం ఏపీ అని ఆయన గర్వంగా ప్రకటించారు.

'ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఒకే కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తున్నాం. ఇప్పటికే 17వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నాం. పెట్టుబడుల ద్వారా సుమారు 7 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీతో పాటు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. వివిధ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికీ ఏడాదికి సగటున రూ.42వేల వరకు ప్రయోజనం చేకూరుతోంది.

ఉదయం ఏడు గంటలకే మంత్రి పార్థసారథి కారకంపాడులో ఇంటింటికీ వెళ్లి పింఛన్లను స్వయంగా అందజేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలు, ఆరోగ్య స్థితిగతులు, గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే ఈ ప్రభుత్వానికి అసలైన తృప్తి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కొలుసు నితిన్ కృష్ణ, గ్రామ సర్పంచ్ ఎన్.సునీల్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, సామాజిక పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది

**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి/విజయవాడ (చైతన్యరథం): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కార్మిక, కర్షకులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అపారమని, వారి కష్టం లేకుండా ఏ రంగమూ ముందుకు సాగదన్నారు. కూలీలు, కార్మికులు, రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన స్తంభాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతి, నిర్మాణ రంగ విస్తరణ ఇవన్నీ కార్మికుల శ్రమ ఫలితమేనన్నారు. వారి కష్టానికి తగిన గౌరవం, గుర్తింపు లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పలు కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. కార్మికులకు భద్రత, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు పెంపు, కనీస వేతనాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కొత్త పథకాలు తీసుకొస్తున్నామని చెప్పారు.


రైతులే దేశానికి అన్నదాతలు. వారి శ్రేయస్సు ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ముఖ్యం. రైతులకు మెరుగైన ధరలు, సాగుకు అవసరమైన మద్దతు, ఆధునిక సాంకేతికత అందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రస్తుత కాలంలో కార్మికుల హక్కులను కాపాడటం అత్యంత అవసరం. సమాజం మొత్తం వారి శ్రమను గౌరవించాల్సిన బాధ్యత ఉంది. ప్రతి కార్మికుడి జీవన ప్రమాణం మెరుగుపడేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుంది' అని మంత్రి చెప్పారు.

మేడే రోజు కార్మికుల త్యాగాలను, కష్టాలను గుర్తు చేసుకునే సందర్భమని, వారి సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి పథంలో కార్మికులు, కర్షకులు భాగస్వాములై ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్మికులు సురక్షితంగా, గౌరవంగా జీవించే సమాజం నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.



## నేడు మీ మొబైల్‌కు అలర్ట్ మెసేజ్

***రాజధాని ప్రాంతంలో ఎన్‌డీఎంఏ 'సెల్ బ్రాడ్‌కాస్ట్' పరీక్షలు***




అమరావతి (చైతన్యరథం): దేశవ్యాప్తంగా అత్యవసర హెచ్చరికల వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (NDMA) కీలక అడుగు వేస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో శనివారం మొబైల్ ఫోన్ల ద్వారా 'సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ సిస్టమ్' (Cell Broadcast Alert System) పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 11.15 నుండి మధ్యాహ్నం 12.15 గంటల మధ్య ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ సమయంలో మీ మొబైల్ ఫోన్‌కు పెద్దగా శబ్దం, వైబ్రేషన్‌తో కూడిన నోటిఫికేషన్ లేదా మెసేజ్ రావచ్చు.

సందేశ సారాంశం: "భారతదేశం తన పౌరుల రక్షణ కోసం స్వదేశీ సాంకేతికతతో ఈ అత్యవసర హెచ్చరిక సేవను ప్రారంభిస్తోంది. ఇది కేవలం పరీక్షా సందేశం మాత్రమే. ప్రజలు ఎటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదు" అనే అర్థం వచ్చేలా సందేశం ఉంటుంది.

ఈ పరీక్షా సందేశం అందిన తర్వాత ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. ఇది కేవలం వ్యవస్థ యొక్క పనితీరును మెరుగుపరచడానికి చేస్తున్న సాంకేతిక పరీక్ష మాత్రమే. భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు అతి తక్కువ సమయంలో లక్షలాది మందికి సమాచారాన్ని చేరవేయడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. కావున మీ మొబైల్‌లో హెచ్చరిక శబ్దాలు వచ్చినప్పుడు అది కేవలం ప్రభుత్వ పరీక్షగా గుర్తించి సహకరించాలని విపత్తు నిర్వహణ సంస్థ కోరింది.

## ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు రూ.501 కోట్లు చెల్లింపు

అమరావతి (చైతన్యరథం): ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు కూటమి ప్రభుత్వం బకాయిల్లో ఇప్పటివరకు రూ.501 కోట్ల వరకు చెల్లించింది. పెండింగులో ఉన్న మొత్తంలో 'ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ అగ్రిమెంట్ (టీబీడీఏ) విధానంలో రూ.వెయ్యి కోట్లు చెల్లించాలని కూటమి ప్రభుత్వ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు, ఆసుపత్రుల యాజమాన్యాల మధ్య కుదిరిన ఒప్పందాలు అనుసరించి గత సోమవారం నుంచి చెల్లింపులు జరుగుతున్నాయి. మొత్తం 278 ఆసుపత్రుల యాజమాన్యాలకు కలిపి రూ.501 కోట్ల వరకు చెల్లింపులు జరిగినట్లు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఇన్‌ఛార్జి సీఈవో, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిల్ డిస్కౌంటింగ్ విధానంలో బకాయిలు పొందేందుకు 873కు గాను 531 ఆసుపత్రుల యాజమాన్యాలు దరఖాస్తు చేశాయి. వీటిలో 336 దరఖాస్తుల పరిశీలన పూర్తయింది. బకాయిలపై ఆసుపత్రుల యాజమాన్యాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చెల్లింపులు జరుగుతున్నాయి.

# ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయం..

**కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి (చైతన్యరథం): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా రాష్ట్రంలోని కార్మికులందరికీ, ముఖ్యంగా ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాయచోటిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ కార్మికులు చూపుతున్న అంకితభావంపై మంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఎండ, వాన లెక్కచేయకుండా ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది కృషి గర్వకారణమని కొనియాడారు. ప్రయాణికుల సురక్షిత ప్రయాణంలో, సమయపాలనలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కార్మికుల హక్కులు,



భద్రత విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి స్పష్టం చేశారు వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగంలోనూ కార్మికులే ప్రధాన శక్తి అని, దేశ ఆర్థిక వ్యవస్థకు వారే బలమైన పునాది అని అభివర్ణించారు. నైపుణ్య శిక్షణ కేంద్రాలు, వైద్య సేవలు, బీమా పథకాలు, ఉపాధి అవకాశాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని... ప్రతినెలా జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

**శ్రమ గౌరవమే దేశాభివృద్ధి**

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటాల ఫలితమే నేటి కార్మిక చైతన్యమని మంత్రి గుర్తు చేశారు. కార్మికుల త్యాగాలు స్మరణీయమని, వారి గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్మికుడు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, సమానత్వం, హక్కులు కార్మికులందరికీ అందాలని ఆకాంక్షించారు.

# పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

ప్రకాశం /కొండపి (చైతన్య రథం): గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపునకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా అందించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర రిక్షాలు, చెత్త సేకరణ డబ్బాలు కొండపి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ.. గ్రామాల్లో నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.

పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి. చెత్తపై పన్ను వేసి జగన్ ప్రజలను వేధిస్తే సీఎం చంద్రబాబు చెత్త నుంచి



సంపద సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి 20 నెలల పాలనలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# రిక్షా ర్యాలీలో మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్య రథం): పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మే డే సందర్భంగా కార్మికులతో కలిసి రిక్షా ర్యాలీలో మంత్రి నిమ్మల పాల్గొనడం కార్మిక శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. వందలాది కార్మికులతో కలిసి మండుటెండలో సైతం నాలుగు కిలోమీటర్లు రిక్షా తొక్కిన మంత్రి నిమ్మల, ప్రతి ఏటా మే డే రోజున కార్మికులతో కలసి ర్యాలీలో పాల్గొనడం ఎంతో సంతృప్తి, ఆనందాన్ని కలిగిస్తుందని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. చంద్రబాబు కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని, జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని రంగాలతోపాటు కార్మిక రంగాన్నీ విచ్ఛిన్నం చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పురోగతిలో కార్మికుల పాత్ర కీలకమని పేర్కొంటూ.. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు మౌళిక సదుపాయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు.

# అత్యధిక పింఛన్లు ఆంధ్రలోనే

- శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు
- నాతవరంలో ఘనంగా పింఛన్ల పంపిణీ

నాతవరం (చైతన్య రథం): నాతవరం మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు చేతికే పింఛన్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం 75 రూపాయలతో మొదలైన పింఛను విధానం నేడు వృద్ధులకు, ఒంటరి మహిళలకు 4,000 రూపాయలకు చేరిందని గుర్తుచేశారు. వికలాంగులకు 6,000 రూపాయలు, మంచానికే పరిమితమైన వారికి 15,000 రూపాయలు, డయాలసిస్ రోగులకు 10,000 రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందని వివరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలైన తెలంగాణలో 2000, కేరళలో 1600, తమిళనాడులో 1000 రూపాయలు మాత్రమే ఇస్తుండగా, దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అర్హులకు ఈ స్థాయిలో ఆర్థిక సాయం అందుతోందని అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల 47 వేల 538 మందికి నెలకు 2 వేల 721 కోట్లు వెచ్చిస్తుండగా, నాతవరం



మండలంలో 10 వేల 872 మందికి 4 కోట్ల 57 లక్షల రూపాయలు, అందులో శృంగవరం పంచాయతీలో 330 మందికి 13 లక్షల 70 వేల 500 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు గణాంకాలను వెల్లడించారు.

ఇదే సభలో నాతవరం మండలం శృంగవరం పంచాయతీ సాధించిన అరుదైన జాతీయస్థాయి ఘనతను స్పీకర్ ప్రత్యేకంగా ప్రస్తావించి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 14 వేల పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం కేవలం ఐదు పంచాయతీలను మాత్రమే జాతీయ అవార్డులకు ఎంపిక చేయగా, అందులో ఉత్తమ గ్రామ పాలన (గుడ్ గవర్నెన్స్) విభాగంలో శృంగవరం పంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచి దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ (DDUPSVP) సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. గ్రామంలో చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం, ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి డబ్బాల్లో వేసే విధానం, పారదర్శకంగా పన్నుల వసూలు వంటి ఉత్తమ పాలనా విధానాలు ఈ అవార్డు రాకకు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన కొనియాడారు. ఈ అద్భుత ప్రగతికి కృషి చేసిన కార్యదర్శులు మీనాక్షి, కవితలతో పాటు ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు.

మే డే (కార్మిక దినోత్సవం) పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిరంతరం శ్రమిస్తున్న శానిటరీ (పారిశుద్ధ్య) కార్మికులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభా వేదికపైకి పిలిచి ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి గౌరవించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో, రోగాల బారిన పడకుండా ప్రజలను కాపాడడంలో వారి పాత్ర అమూల్యమైనదని ఈ సందర్భంగా ఆయన శ్లాఘించారు. అంతేకాకుండా, నాతవరం మండలంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థిని గండికోట దివ్యశ్రీని సభాముఖంగా అభినందించి, భవిష్యత్తులో ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కర్రి సత్యనారాయణ, నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర, గ్రామ నాయకులు మండల నాయకులు అధిక సంఖ్యలో మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.



## నెల్లూరులో తెలుగుదేశం పార్టీ మహానాడుకి స్థలాల పరిశీలన

నెల్లూరు (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సంబంధించి నెల్లూరు జిల్లా కోవూరు జాతీయ రహదారి సమీపంలో ఇఫ్కో భూములు, రేగడి చెలిక వద్ద 110 ఎకరాల స్థలాలను రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహణకు స్థలాలను పరిశీలిస్తున్నట్టు మంత్రి ఆనం వెల్లడించారు. రాజుపాలెం సమీపంలోని ఇఫ్కో కిసాన్ సెజ్, బొడ్డువారిపాలెం వద్ద 110 ఎకరాల స్థలాలను పరిశీలిస్తున్నామని.. నెల్లూరు రూరల్ సర్వేపల్లి నియోజకవర్గంలోనూ స్థలాలను పరిశీలిస్తామని చెప్పారు. స్థలాలను పరిశీలించిన అనంతరం కేంద్ర పార్టీకి వివరాలను తెలియజేస్తామని మంత్రి వెల్లడించారు. కేంద్ర పార్టీ టీం మరొకసారి పరిశీలించి అన్నిటికీ అనువైన స్థలాన్ని ఫైనల్ చేస్తారని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

## కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది

- పాయకరావుపేటలో హోంమంత్రి అనిత పర్యటన
- రామచంద్రపురంలో ఇంటింట పింఛన్ల పంపిణీ

పాయకరావుపేట (చైతన్య రథం): పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత విస్తృతంగా పర్యటించారు. కోటఉరట్ల మండలం రామచంద్రపురం గ్రామానికి చేరుకున్న మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగునా హారతులతో ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత గ్రామంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత కోటఉరట్ల మండలం సుంకుపూరు గ్రామంలో గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రామికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని పేర్కొన్నారు. తనను రెండోసారి



పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఎంపిక చేసినందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని, గత ప్రభుత్వంలో అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. రామచంద్రపురం గ్రామంలో రూ.1.16 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 2014-19 కాలంలో ప్రారంభమైన పందూర్ బ్రిడ్జి పనులను ప్రస్తుత ప్రభుత్వంలో పూర్తి చేసినట్లు చెప్పారు. దేశంలోనే అత్యధిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.40 కోట్లు, ఆర్ అండ్ బీ ద్వారా మరో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు వెల్లడించారు. పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ప్రాంతం రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. కోటఉరట్ల మండలంలో కూడా పరిశ్రమలను తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత పేర్కొన్నారు.

## ఐజీఎంసీ స్టేడియంలో ఘనంగా సమ్మర్ కోచింగ్ క్యాంపులు

- క్రీడాకారులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి
- నవభారత్ నిర్మాణంలో యువ క్రీడాకారుల పాత్ర అత్యంత కీలకం
- సమ్మర్ కోచింగ్ క్యాంపుల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం
- క్రీడాకారులు ఎదుర్కొనే సమస్యలను క్రీడా యాప్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చు




విజయవాడ (చైతన్య రథం): విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్స్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి శాప్ చైర్మన్ రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరై క్యాంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపుల్లో బ్యాడ్మింటన్, టెన్నిస్, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, వాటర్ గేమ్స్ తదితర 55 క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామన్నారు. శిక్షణ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధితోపాటు ఫిట్‌నెస్, క్రమశిక్షణ, జట్టుభావన వంటి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు మరియు దాదాపు 400 మండలాల్లో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ప్రతిభను చాటుకునే అవకాశం ఈ క్యాంపులు కల్పిస్తాయని అన్నారు. చిన్న వయస్సు నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందితే భవిష్యత్తులో రాష్ట్రం, దేశానికి ప్రాతినిధ్యం వహించే అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే "ఫిట్ ఇండియా" లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని, క్రీడాకారులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. దాదాపు 10 సంవత్సరాల తర్వాత జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలకు క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు క్రీడా సామాగ్రి మరియు పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేశారు. అలాగే క్రీడాకారులందరినీ క్రీడా యాప్ లో రిజిస్టర్ కావాలని మరియు వారికి ఎటువంటి సమస్యలు ఉన్న క్రీడా యాప్‌లో తెలియజేయాలని తెలిపారు. అనంతరం, ఈ క్యాంపులకు దాతలుగా ముందుకు వచ్చిన విజయవాడ రాయల్ క్లబ్ అమరావతి ప్రెసిడెంట్ కల్లమ్ అనిల్ బాబు, క్రైండ్ హార్ట్స్ సభ్యులు కాజా మోహన్‌ను శాలువాతో సత్కరించారు. క్రీడల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, క్రీడా సంఘాలు, కోచ్‌లు మరియు స్వచ్ఛంద సేవకులందరికీ శాప్ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాప్ వీసీ, ఎండి ఎస్ భరణి మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంపుల ద్వారా టాలెంట్ ఐడెంటిఫికేషన్‌తోపాటు మెరుగైన శిక్షణ అందించి క్రీడాకారులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో శాప్ బోర్డు సభ్యులు సంతోష్, రమణరావు, శాప్ ఏవో రామావత్ వెంకటరమణ నాయక్, అంతర్జాతీయ క్రీడాకారులు సూర్య చరిష్మా, అనూష, ఆర్యాన్ని, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, శాప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాలకు పూర్వ వైభవం... ఆధ్యాత్మికతే లక్ష్యం





- **మంత్రి కొలుసు పార్థసారథి!**
- **కారకంపాడులో శ్రీముఖలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం**
- **కుటుంబ సమేతంగా పాల్గొన్న మంత్రి దంపతులు**

మొవ్వ (చైతన్యరథం): రాష్ట్రంలోని హిందూ దేవాలయాలకు పూర్వవైభవం తీసుకువచ్చి, ధూప దీప నైవేద్యాలతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడులో నూతనంగా నిర్మించిన శ్రీబాలాత్రిపురసుందరి సమేత శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవాలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి.

మంత్రి పార్థసారథి సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారికి వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధ్య ఆలయ ప్రవేశం చేసిన మంత్రి హోమం, ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం గావించారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి పనులు మరింత విస్తరించాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో రైతులు వర్ధిల్లాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ దేవస్థానం ఈ ప్రాంతంలోనే ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మంత్రి నారా లోకేశ్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన చేస్తున్న కృషి సఫలం కావాలని కోరుతూ ప్రత్యేకంగా రాజశ్యామల యాగం నిర్వహించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్రానికి సేవలు అందించాలని ప్రత్యేక పూజలు చేసినట్టు మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్ స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తితో పాటు వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# టెన్త్ ఆణిముత్యాలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం

- **విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 10వేల ఆర్థిక సాయం అందచేత**
- **కార్పొరేట్ స్కూల్స్‌కి ధీటుగా సర్కారీ విద్యార్థులు రాణిస్తున్నారని వ్యాఖ్య**



అనంతపురం (చైతన్య రథం): టెన్త్ పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు మార్కులు సాధించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 580 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను పిలిపించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలతోపాటు పదివేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిని అందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను, మంచి చదువు అందించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 580కు పైగా మార్కులు సాధించడమన్నది సాధారణ విషయం కాదన్నారు. అందుకే వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించేందుకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ప్రస్తుతం ఇలా ఉత్తమ మార్కుల సాధించిన పిల్లలంతా చిన్న చిన్న పనులు చేసుకునే కార్మికుల కుటుంబాలనుంచి వచ్చిన వారేనన్నారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ 22 నెలల కాలంలో విద్యావ్యవస్థలో మంత్రి నారా లోకేష్ అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతోనే తాము ఈ ఫలితాలు సాధించామని విద్యార్థిని విద్యార్థులు తెలిపారు.

**ప్రజా సమస్యలపై వచ్చే వినతులను**

# త్వరితగతిన పరిష్కరించాలి

**అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం**



బనగానెపల్లె (చైతన్యరథం): ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన బనగానపల్లెలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు సత్వరం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పట్ల మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## వెంకటగిరి ఐఐహెచ్‌టీలో డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

వెంకటగిరి (చైతన్యరథం): తిరుపతి జిల్లా వెంకటగిరిలోని శ్రీప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (SPKM IIHT)లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ జి.రాజారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (DHTT) డిప్లొమా కోర్సులో మూడు సంవత్సరాలు, రెండు సంవత్సరాల (లేటరల్ ఎంట్రీ) ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు మే 30 చివరి తేదీగా నిర్ణయించినట్టు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్ www.iihtvgr.com సందర్శించాలని సూచించారు. ఇతర సమాచారం కోసం 93999 36872, 98661 69908, 90102 43054 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

## కొత్తపేట పీఎస్‌కు పూడి శ్రీహరి

గుంటూరు (చైతన్య రథం): కొత్తపేట పీఎస్‌కు పూడి శ్రీహరిని పోలీసులు తీసుకువచ్చారు. కుప్పంలో పూడి శ్రీహరిని అదుపులోకి తీసుకొన్న పోలీసులు గుంటూరు తరలించారు. ఇవాళ ఉదయం పూడి శ్రీహరిని పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. చంద్రబాబుపై సోషల్ మీడిలాలో దుష్ప్రచారం చేసిన కేసులో పూడి శ్రీహరి అరెస్టు చేసిన నేపథ్యంలో శ్రీహరిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అనంతరం నసీర్ అహ్మద్ ఫిర్యాదు మేరకు శ్రీహరిపై కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

# గిరిజన పల్లెల్లో ‘జల సిరి’

- **గిరిపుత్రుల చలమ నీటి కష్టాలకు స్వస్తి**
- **పందిరిమామిడికోటలో రూ.15.7 లక్షలతో కుళాయిలు**
- **ప్రారంభించిన జలజీవన్ మిషన్ కేంద్ర అడిషనల్ సెక్రటరీ కమల్‌కిషోర్ సోన్**

మారేడుమిల్లి/రంపచోడవరం (చైతన్యరథం): దేశవ్యాప్తంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర జలజీవన్ మిషన్ అడిషనల్ సెక్రటరీ కమల్‌కిషోర్ సోన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం వేటుకూరు పంచాయతీ పరిధిలోని పందిరి మామిడికోట గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటుచేసిన ఇంటింటికీ మంచినీటి కుళాయిలను ప్రారంభించారు. పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్‌కుమార్, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ చీఫ్ గాయత్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గిరిజన గ్రామంలో తాగునీటి కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంది: రూ.15.7 లక్షల వ్యయంతో మంచినీటి సౌకర్యం కల్పించారు. 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు నిర్మించి గ్రామంలోని 98 కుటుంబాలకు నేరుగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. ప్రతి కుటుంబానికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షితమైన తాగునీరు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని కమల్ కిషోర్ సోన్ వివరించారు. గ్రామంలోని కొంతమందిని ఢిల్లీ తీసుకెళ్తామన్నారు.

**అనారోగ్యాలకు స్వస్తి - సమయం ఆదా**

గతంలో గిరిజనులు వాగుల్లోని చలమ నీటిని తాగడం వల్ల అనారోగ్యం పాలయ్యేవారని కలెక్టర్ దినేష్‌కుమార్ గుర్తు చేశారు. ఇప్పుడు ఇంటి వద్దకే శుద్ధి చేసిన నీరు రావడం వల్ల గిరిజన మహిళలకు నీటి కోసం మైళ్ల దూరం వెళ్లే భారం తగ్గిందని, సమయం కూడా ఆదా అవుతుందని అధికారులు పేర్కొన్నారు. నీటిని వృథా చేయబోమని, పైపులైన్లను జాగ్రత్తగా కాపాడుకుంటామని గ్రామస్తులందరితో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను కనీసం 6 మీటర్ల మేర పెంచే బాధ్యత అందరిపైనా ఉందని కమల్ కిషోర్ సోన్ పిలుపునిచ్చారు.

**ఘన స్వాగతం-పింఛన్ల పంపిణీ**

అంతకుముందు అధికారులకు గిరిజనులు తమ సంప్రదాయ నృత్యాలతో పుష్పమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కత్తుల పుష్పం, కత్తుల పండ్లమ్మ, కత్తుల సోమలమ్మ, రేవుల సోమలమ్మలకు అధికారులు సామాజిక పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ఎస్ఈ మితిన్, ఈఈలు నాగేశ్వరరావు, గిరి, శివాజీ, డీఈ సుబ్బారావు, గ్రేస్‌రాజ్, తహసీల్దారు అమ్మాజీ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో కుమారి, ఏఈలు నారాయణరావు, ఎస్.శ్రీనివాస్, సీతారాంనాయక్, సురేష్‌బాబు, డాక్టర్ నితిన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దోచుకోవడం మీ నాలెడ్జ్

# ప్రజా సేవ నా నాలెడ్జ్

### సంయమనంతో ఉన్నామని నోరు జారితే ఖబడ్దార్: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత

రొద్దం/శ్రీసత్యసాయి (చైతన్యరథం): 'నాకు టీడీడీ లెటర్లు అమ్ముకునే నాలెడ్జ్ లేదు... సొంత కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వాళ్లిళ్లలో జింక మాంసం పెట్టి వేధించిన నాలెడ్జ్ నాకు లేదు... కళ్యాణదుర్గం నుంచి బెంగళూరుకు లారీల్లో ఇసుక తీసుకెళ్లి అమ్ముకునే నాకు నాలెడ్జ్ లేదు... వర్కులు అమ్ముకునే నాలెడ్జ్ లేదు... గన్ చూపించి దోచుకోవడమనే నాలెడ్జ్ అస్సలు లేదు... చెరువులు కబ్జా చేయడం, అక్రమ లే అవుట్లు వేసి అమ్ముకోవడం నాకు తెలీదు.... పెనుకొండ ప్రజలకు సేవ చేయడమే నాకు తెలిసిన నాలెడ్జ్... పేదలకు విద్య, వైద్యమందించడం మాత్రమే నాకు తెలిసిన నాలెడ్జ్ ... మా దగ్గర చెప్పులు ఉన్నాయి... కానీ మా నాయకుడు మాకు సంస్కారం నేర్పారు... బెంగళూరు నుంచి కళ్యాణదుర్గం.. అక్కడి నుంచి పెనుకొండ...ఇక్కడి నుంచి మళ్లీ బెంగుళూరుకు షటిల్ సర్వీసులు చేసే వలస పక్షులను నమ్ముకోవద్దని వైసీపీ కార్యకర్తలకు నా సూచన... నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకుంటే ఖబడ్దార్' అని వైసీపీ నాయకులారు ఉషశ్రీ చరణ్‌ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రొద్దం మండలంలో రూ.4 కోట్లకుపైగా వెచ్చించి నిర్మించిన బీటీ రోడ్లను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి మాట్లాడారు.



తాను రాజకీయాలకంటే ముందే ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ పేరుతో పేదలకు విద్య, వైద్యమందించానన్నారు. తాగునీటి పంపిణీ చేశానన్నారు. కరోనా సమయంలో నియోజకవర్గంలో విస్తృతంగా తనకు తోచిన మేర సహాయమందించానని చెప్పారు.

**ప్రజా సేవే నాకు తెలిసిన నాలెడ్జ్**

ఎస్ఆర్ఆర్ ట్రస్టీగా, మంత్రిగా ప్రజలకు సేవ చేయడమే తనకు తెలిసిన ఏకైక నాలెడ్జ్ అని మంత్రి సవిత స్పష్టం చేశారు. టీటీడీ లెటర్లు అమ్ముకునే నాలెడ్జ్ తనకు అవసరం లేదన్నారు. మంత్రిగా తానిచ్చే టీటీడీ లెటర్లను కేవలం పెనుకొండ ప్రజలకు మాత్రమే ఇస్తున్నానని తెలిపారు. సొంత కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం తనకు తెలియని నాలెడ్జ్ అని అన్నారు. వాళ్లిళ్లలో జింక మాంసం పెట్టి వేధించిన నాలెడ్జ్ కూడా తనకు అవసరం లేదన్నారు. కళ్యాణదుర్గం నుంచి బెంగళూరుకు లారీల్లో ఇసుక తీసుకెళ్లి అమ్ముకునే నాలెడ్జ్ కూడా లేదన్నారు. వర్కులు అమ్ముకోవడంతో పాటు గన్ చూపించి దోచుకోవడమనే నాలెడ్జ్ లేనే లేదన్నారు. చెరువులు కబ్జా చేయడం, అక్రమ లే అవుట్లు వేసి అమ్ముకోవడం తనకు తెలీదన్నారు. పెనుకొండ ప్రజలకు సేవ చేయడమే తనకు తెలిసిన నాలెడ్జ్ అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

**వలస పక్షులను నమ్మొద్దు**

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. వాళ్లకున్న నాలెడ్జ్‌తో రాష్ట్రాన్ని దిగజార్చారని జగన్‌తో పాటు వైసీపీ నాయకులపై మంత్రి సవిత మండిపడ్డారు. నిజంగా వాళ్లకు నాలెడ్జే ఉంటే కళ్యాణదుర్గంలో తంతే పెనుకొండలో ఎందుకు పడ్డారని ఉషశ్రీ చరణ్‌నుద్దేశించి ఎద్దేశా చేశారు. బెంగళూరు వయా కళ్యాణదుర్గం వయా పెనుకొండ వయా బెంగళూరుకు షటిల్ సర్వీసులు చేసే వలస పక్షులను నమ్ముకోవద్దని వైసీపీ నాయకులకు మంత్రి సవిత సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి రేయింబవళ్లు కృషి చేస్తున్నానని, తనకు సహకరించాలని వైసీపీ నాయకులకు పిలుపునిచ్చారు.

**నోరు జారితే ఖబడ్దార్**

చెప్పులు అందరికీ ఉంటాయని, తాము వేయించగలమని, కానీ తమ నాయకుడు క్రమశిక్షణతో మెలగాలని దిశానిర్దేశం చేశారని మంత్రి సవిత తెలిపారు. అందుకే వాళ్లెంత రెచ్చగొడుతున్నా సంయమనంతో, సంస్కారంతో వ్యవహరిస్తున్నామన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు.. ఖబడ్దార్ అని మంత్రి సవిత హెచ్చరించారు.

**ప్రతి గ్రామానికీ రహదారి సౌకర్యం**

అంతకుముందు రొద్దం మండలంలో రాచూరు నుంచి జక్కలచెరువు వరకు రూ.85 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. రూ.1.35 కోట్లతో రొద్దం-బుచ్చెర్ల రోడ్ నుంచి నారా నాగేపల్లి బీటీ రోడ్డును, రూ.85 లక్షలతో నిర్మించిన బుచ్చెర్ల రోడ్ నుంచి నారా నాగేపల్లి బీసీ రోడ్డను, రూ.99 లక్షలతో నారా నాగేపల్లి నుంచి బుగుడూరు (రాష్ట్ర సరిహద్దు) వరకు నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... మాటలు చెప్పడం, విమర్శలు చేయడం తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయని గత నాయకులు రొద్దం మండలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న రోడ్ల సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే పరిష్కరించామన్నారు. ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేసే వారికి అభివృద్ధే తమ సమాధానమన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. బీటీ రోడ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి సవితకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు

# కూటమి ప్రభుత్వం అండ

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంబరాన్నంటిన మే డే వేడుకలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు అంబరాన్నంటాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికులకు హృదయపూర్వక మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి కేవలం భవనాలు నిర్మించడంలో కాకుండా, ఆ భవనాలను నిర్మించే కార్మికుల జీవితాలను మెరుగుపరచ డంలో ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కార్మిక సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వ కాలంలో భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వివాహ కానుక, ప్రసూతి సాయం, సహజ మరణ సాయం, అంత్యక్రియల ఖర్చులు వంటి పథకాలను తిరిగి ప్రారంభించి కార్మిక కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు.

నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం, వేలాది నిర్మాణ కార్మికులకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రధాన నగరాల్లో ఇంటిగ్రేటెడ్ లేబర్ అమెనిటీస్ సెంటర్లను ఏర్పాటుచేసి కార్మికులకు అవసరమైన సౌకర్యాలను ఒకేచోట అందించనున్నట్లు తెలిపారు.

కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం ప్రివెంటివ్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాలు, మొబైల్ వైద్య సేవలు, డిజిటల్ హెల్త్ రికార్డులు అమలు చేస్తున్నామని చెప్పారు. కార్మికుల ఆరోగ్యం బాగుంటేనే రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు.

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ పరిధిలో రాష్ట్రంలో అనేక ఈఎస్ఐ ఆసుపత్రుల విస్తరణ, కొత్త ఆసుపత్రుల స్థాపన, డిస్పెన్సరీల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టామని వివరించా రు. కార్మికుల భద్రత కోసం ఫ్యాక్టరీల్లో భద్రతా తనిఖీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

"కార్మికుడు బలపడితే రాష్ట్రం బలపడుతుంది" అనే లక్ష్యంతో సంక్షేమం, నైపుణ్యం, ఉపాధి, ఆరోగ్యం, గౌరవం అనే ఐదు స్తంభాలపై కార్మిక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఉత్తమ కార్మికులు, యాజమాన్యాలకు అభినందనలు తెలియజేసి కార్మిక సంఘాలు, యాజమాన్యాలు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మే డే సందర్భంగా ప్రతి కార్మికుడు గౌరవంగా జీవించే, ప్రతి కుటుంబం భద్రంగా ఉండే, ప్రతి యువకుడికి ఉపాధి లభించే స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ కలిసి పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య ప్రతాపం

- పిడుగురాళ్లలో 45.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు
- నేడు 64 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం
- పిడుగులు, వర్షాల పట్ల విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎండల తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. శుక్రవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 45.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లోని 252 మండలాల్లో ఎండ ప్రభావం తీవ్రంగా ఉందని, అక్కడ 41 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని ఆయన వెల్లడించారు.

***శనివారం వడగాల్పుల ముప్పు ఉన్న మండలాలు:***

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 64 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. జిల్లాల వారీగా వివరాలు: పల్నాడు (19 మండలాల్లో), పార్వతీపురం మన్యం (10 మండలాల్లో), ప్రకాశం (10 మండలాల్లో), విజయనగరం (8 మండలాల్లో), మార్కాపురం (6 మండలాల్లో), తిరుపతి (4 మండలాల్లో), నెల్లూరు (3 మండలాల్లో), పోలవరం (2 మండలాల్లో), అల్లూరి సీతారామరాజు, గుంటూరు (తలో మండలం)

***శుక్రవారం నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రతలు:***

పిడుగురాళ్ల (పల్నాడు): 45.9, గూడూరు (నెల్లూరు): 45.5, పెద్దపారుపూడి (కృష్ణా), తొర్రగుడిపాడు (ఎన్టీఆర్ జిల్లా) 45.1, అద్దంకి (ప్రకాశం): 44.6, అల్లిపల్లి (ఏలూరు), పెద్దచెర్లోపల్లి (మార్కాపురం): 44.5, వెంకటగిరి (తిరుపతి): 44.4.

***ఒకవైపు ఎండలు.. మరోవైపు పిడుగులు!***

దక్షిణ ఒడిశా నుంచి మన్నార్ గల్ఫ్ వరకు కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆది, సోమవారాల్లో ఎండ తీవ్రత స్వల్పంగా తగ్గి, మేఘావృత వాతావరణంతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడవచ్చు.

**జాగ్రత్తలు-హెచ్చరికలు:** తీవ్రమైన ఎండలు, ఉక్కపోత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువుల కాపరులు ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద నిలబడకూడదని హెచ్చరించారు. ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# కార్మికుల పొట్ట నింపే ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం

- కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
- మున్సిపల్ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): కార్మికుల పొట్ట నింపే ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని, కార్మికుల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మే డే సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ... గతంలో కార్మికుల శ్రమను దోచుకునే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అన్నగారు స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత కార్మికుల కోసం చట్టాన్ని తీసుకొచ్చారని, భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్, మహిళా కార్మికులకు మెటర్నటీ లీవ్ ఇలా ప్రతి కార్మికునికి తగిన సదుపాయాలు కల్పించారని అన్నారు. ప్రస్తుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రపంచంలో అన్ని దేశాల్లో అమలు జరుగుతున్న కార్మిక చట్టాలను పరిగణలోకి తీసుకొని మన రాష్ట్రంలో అమలుపరిచేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా కార్మికుల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్ లను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అన్నం పెట్టె క్యాంటీన్లు మూసివేసి ఆ పాపాన్ని వాళ్లు మూటకట్టుకున్నారని ఆరోపించారు. అన్నా క్యాంటీన్లు ఎత్తివేయకుండా జగన్మోహన్ రెడ్డి తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టైనా క్యాంటీన్ తెరిచి కార్మికుల పొట్టనింపాలని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా చంద్రబాబునాయుడు కోరినప్పటికీ ఏమాత్రము పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి అన్న క్యాంటీన్‌ను తెరిచి పేదల కడుపు నింపి చరిత్ర సృష్టిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

# కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



ఎస్.కోట (చైతన్యరథం): రక్తాన్ని స్వేదంగా మార్చి, దేశాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న కార్మిక శక్తికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వందనం చేస్తూ, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కార్మిక సోదరులందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. శ్రామిక వర్గం యొక్క హక్కులు, త్యాగాలు మరియు విజయాలను స్మరించుకునే రోజే మేడే అని ఆమె పేర్కొన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా ఎల్ కోట క్యాంప్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి రంగంలోనూ కార్మికులే ప్రధాన శక్తి అని, దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టేది వారేనని కొనియాడారు. కార్మికుల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న గౌరవాన్ని గుర్తుచేస్తూ, పార్టీ జెండాలో 'చక్రం' గుర్తును చేర్చి కార్మికులకు గుర్తింపునిచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని గుర్తుచేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కోటి మంది కార్మికులకు 'చంద్రన్న బీమా' అందించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణ అనుమతుల సరళీకరణ ద్వారా నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షల మంది ఉపాధికి భద్రత కల్పించామని తెలిపారు. కార్మికుల వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీసిటీ, కర్నూలు ప్రాంతాల్లో అత్యాధునిక ఆసుపత్రులు నిర్మిస్తున్నామని, ప్రతి నెల 1వ తేదీనే జీతాలు, పెన్షన్లు అందేలా చర్యలు చేపట్టామని వివరించారు. గత ఐదేళ్ల పాలనలో కార్మికుల సంక్షేమ నిధులను దారిమళ్లించి, అన్న క్యాంటీన్లను రద్దు చేసి అసంఘటిత కార్మికుల పొట్టగొట్టారని ఆమె విమర్శించారు.

# కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాజాం (చైతన్యరథం): కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజాం ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు బీమా సౌకర్యం ఉందని, కార్మికుల ఆడ పిల్లల వివాహాలు, ప్రసూతి సేవలకు ప్రభుత్వం ఆయా పథకాల ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని చెప్పారు. ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలు, నాయకులకు మంత్రి లోకేశ్ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజాం పురపాలక కార్యాలయం ఆవరణలో కార్మిక దినోత్సవం వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# కార్మికులతో కలిసి 4 కి.మీ రిక్షా తొక్కిన మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని రంగాలతో పాటు కార్మిక రంగాన్ని విచ్ఛిన్నం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు జరిగాయి. మేడే సందర్భంగా మంత్రి నిమ్మల కార్మికులతో కలిసి రిక్షాల ర్యాలీలో పాల్గొన్నారు. కార్మికులతో కలిసి మండుటెండలో 4 కిలోమీటర్లు మంత్రి నిమ్మల రిక్షా తొక్కారు. ప్రతి ఏటా మేడే రోజున కార్మికులతో కలసి ర్యాలీలో పాల్గొనడం ఎంతో సంతృప్తి, ఆనందాన్ని కలిగిస్తుందని మంత్రి నిమ్మల చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పురోగతిలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. దేశాభివృద్ధి రథ చక్రాలకు కార్మికులే చోదక శక్తి, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని మంత్రి స్పష్టం చేశారు. జాతి నిర్మాణంలో అహర్నిశలు శ్రమించే కార్మిక, కర్షక సోదరుల కష్టం వెలకట్టలేనిదని వారి శ్రమకు తగిన గౌరవం, సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా మన ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం : ఎమ్మెల్యే తోయక



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడలో శుక్రవారం టీడీపీ గుమ్మలక్ష్మీపురం మండలాధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి చేతుల మీదుగా శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ప్రతి లబ్దిదారుడికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పింఛన్ అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆమె వెంట ఏఎంసీ చైర్మన్ కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పద్మావతి, నాయకులు సుదర్శనరావు, మన్మథరావు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుస్తున్నాం : కిమిడి నాగార్జున



విజయనగరం (చైతన్యరథం): పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. నగరంలోని పూలభాగ్ ప్రాంతంలో 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పింఛన్లు ఆర్థికంగా ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాదుల లక్ష్మి వరప్రసాద్, కండపల్లి శేఖర్, రఘుమండ శంకరరావు పాల్గొన్నారు.

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): ప్రజల సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి తాత్సారం లేకుండా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ సమర్థవంతంగా అమలు చేస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం సింగంపల్లిలో బూత్ కన్వీనర్ దేశగిరి శివ సౌజన్యంలో శుక్రవారం ఆమె ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు గ్రామస్తులు, కూటమి శ్రేణులు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతీ ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కేవలం సామాజిక పింఛన్ల పంపిణీ కోసం 62,47,538 మందికి గాను రూ. 2720.67 కోట్ల ప్రతీ నెల పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, తదితర సామాజిక పింఛన్ల పంపిణీ విషయంలో మాత్రం ఎలాంటి రాజీ లేకుండా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# సంక్షేమాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం) : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు పటేల్ నగర్‌లో అధికారులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. స్వయంగా ఇంటి వద్దకే వెళ్లి లబ్దిరులకు నేరుగా పెన్షన్లు అందచేశారు. నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 40,368 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగా విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాల్లోనే 10,400 మందికి సుమారు రూ. 4.70 కోట్లను అందజేసినట్లు తెలిపారు. రామవరప్పాడు గ్రామ ప్రజలు ఈ నెలలోగా ఆస్తి పన్నులు చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని సూచించారు. రామవరప్పాడు సచివాలయం-3 భవన పరిస్థితిపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భవనం శిథిలావస్థకు చేరుకుని, ప్రజలు కూర్చునే కనీస సౌకర్యాలు కూడా లేవని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పాలన అస్తవ్యస్తంగా సాగిందని విమర్శిస్తూ, తొమ్మిది మంది సిబ్బంది ఉన్న రామవరప్పాడు సచివాలయం-3 లో మార్చి నెలలో కేవలం 28 సమస్యల పరిష్కారం జరగడం పనితీరుకు నిదర్శనం అని అన్నారు.

చైతన్యరథం

# కార్మికులు బాగుంటేనే దేశం సుభిక్షం : వనమాడి

●జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు

●కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

●మేడే వేడుకల్లో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పార్టీ ముఖ్య నేతలు



కాకినాడ (చైతన్యరథం): కార్మికులు బాగుంటేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ఉద్ఘాటించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మేడే) పురస్కరించుకుని కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు, ఇతర ముఖ్య నేతలు కార్మికులతో కలిసి కార్మిక జెండాను ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. అనంతరం యావత్ కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాము సైతం ఒక కార్మికునిగానే జీవితాన్ని ప్రారంభించామని, కార్మికుడి శ్రమ, కష్టం ఎలా ఉంటాయో తమకు అనుభవపూర్వకంగా తెలుసునన్నారు. కార్మికుడు లేకుంటే ఏ వ్యవస్థ అయినా కుప్పకూలుతుందన్నారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా.. 8 గంటల పని దినం, పనికి తగ్గ వేతనం వంటి హక్కుల సాధన కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధులను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. కార్మికులకు చేతినిండా పని ఉన్నప్పుడే సమాజంలో నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో కార్మికులు చీకటి రోజులు చూశారని నేతలు విమర్శించారు. పనులు లేక, చేసిన శ్రమకు తగిన వేతనం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్య జీవితాన్ని మలిచే మహాశక్తి

●10వ తరగతి విద్యార్థులకు అభినందనలు తెలిపిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో, విద్యార్థులు కష్టపడి సాధించిన ఈ విజయమే వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. “విద్య అనేది జీవితాన్ని మలిచే శక్తి. ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, ఉన్నత లక్ష్యాల వైపు కృషి చేయాలి” అని సూచించారు. పరీక్షల్లో విజయం ఒక ముఖ్యమైన మైలురాయి మాత్రమేనని, ఉన్నత విద్యలో ఇంకా పెద్ద విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అలాగే, ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, ఇది కేవలం ఒక దశ మాత్రమేనని అన్నారు. మరింత కృషి, పట్టుదలతో భవిష్యత్తులో విజయాన్ని సాధించవచ్చని ప్రోత్సహించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ మరోసారి అభినందనలు తెలిపారు.

# ప్రజల మంచి కోసం గొప్ప ఆలోచనలు చేస్తున్న సీఎం చంద్రబాబు

●గుడివాడలో ఆత్మీయ పలకరింపులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గుడివాడ (చైతన్యరథం): నిరంతరం ప్రజల మంచి కోసం ఆలోచించే సీఎం చంద్రబాబు వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం 36వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లతో పాటుగా పలువురు లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును పంపిణీ చేశారు. నూతన పెన్షన్ నగదు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంచివాడు మా రాము అంటూ... ఎమ్మెల్యేతో పలువురు వృద్ధులు తమ సెల్ ఫోనుల ద్వారా ఫోటోలు దిగారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు.... సీఎం చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కొత్త పెన్షన్ల మంజూరును నిరంతర ప్రక్రియగా చేయడమే కాకుండా, వితంతు పెన్షన్ల ప్రక్రియను సులభతరం చేశారన్నారు. గొప్ప ఆలోచనలతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచిస్తూ.... అనేక మంచి పనులు చేస్తుందన్నారు. కార్యాలయాల్లో కూర్చొని చట్టాలు చేయడం కాదు.... ప్రజల మధ్య ఉంటూ.... ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనం వారిని ఆదుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా గుడివాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని పేర్కొన్నారు.

# ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీకి షాక్

●రాజోలు నియోజకవర్గంలో 30 కుటుంబాలు చేరిక



రాజోలు (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం (16వ బూత్) గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడాయి. ఆయా కుటుంబాలకు చెందిన వారు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి అమూల్య కండువాలు కప్పి సాదరస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఫోకస్ బూత్ అబ్జర్వర్ హాజీ ముకర్రం హుస్సేన్, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు తాడి సత్యనారాయణ, కదలి రమేష్, గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పోతాబత్తుల శ్రీనివాస్, మానుపాటి సూరిబాబు, నల్లి రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి చెల్లింగి శ్రీనివాస్, యూనిట్ ఇన్‌చార్జి ఇల్లింగి వేణు, బూత్ ఇన్‌చార్జి శంకరగుప్తం నాని, చెల్లుబోయిన నాగబాబు, పంగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**చింతలపూడిలో 15 కుటుంబాలు టీడీపీలో చేరిక**

ఏలూరు పార్లమెంటరీ పరిధిలోని చింతలపూడి మండలం చింతలపూడి బూత్ నెంబర్లు 73, 75, 3, 82, 166, 168, 159, 146ల్లో పదిహేను కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఫోకస్ బూత్ అబ్జర్వర్ లంక రత్నాకర్, అశోక్ ఈర్ని, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు చింతం విష్ణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.30తో ప్రారంభమైన పెన్షన్ రూ.4000 చేసిన ఘనత చంద్రబాబుదే



జగ్గంపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కిర్లంపూడి మండలం సోమరాయణం పేట గ్రామంలో నూతనంగా మంజూరైన పెంటకోట సత్యవతి డయాలసిస్ పేషెంట్, దాడి వెంకటరమణ పెరాల్సిస్ పేషెంట్, కాయల రాంబాబు తల సేమియా పేషంట్ తదితర లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రూ.30తో పెన్షన్లు ప్రారంభించి నేడు ఏకంగా రూ.4000కి చేర్చిన ఘనత చంద్రబాబుదే అని గతంలో రూ.3000 చేస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చి పేదలను దగా చేశాడు అని జ్యోతుల నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏప్రిల్ నుండే అమలు చేయడంతో ఆయన పాటుగా.. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పెన్షన్లు అమలు చేస్తున్నాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కల్పిస్తుందని, అభివృద్ధికి అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

# మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): పింఛన్లతో అభాగ్యులకు అండగా నిలవడం, అన్న క్యాంటీన్లతో ఆకలి రహిత సమాజాన్ని నిర్మించడం, దీపంతో ఇంటింటా ఆనందపు వెలుగులు పంచడం... ఇలా కూటమి ప్రభుతం ప్రతీ అడుగు పేదలు, శ్రమజీవుల బాబుకోసమే నని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతీ ఒక్క కష్టజీవికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. మండపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందన్నారు. ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఈరోజు అని అన్నారు. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదన్నారు. కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

# పేదల సేవలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి... సామాజిక పింఛన్లు పంపిణీ



చిలకలూరిపేట (చైతన్యరథం): పేదల సేవలో పేరిట ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రతినెలా 1వ తేదీన పేదల ఇళ్లకు వెళ్లిమరీ సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఈ విధంగా గొప్పగా అమలవుతున్న ప్రజాకర్షక పథకం ఏపీలో తప్ప దేశంలో మరెక్కడా లేదని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పేదల సేవలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని 13వ వార్డు (మద్దినగర్), 14వ వార్డు (రహమత్ నగర్) లతో పాటు చిలకలూరిపేట మండలం పసుమర్రు, నాదెండ్ల మండలం గణపవరం, యడ్లపాడు మండల కేంద్రంలో లబ్ధిదారులకు స్వయంగా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రదేశాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారు.**

రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పించాలన్న ఏకైక లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెలా రూ.3,500 కోట్లకు పైగా సాయాన్ని సామాజిక పింఛన్ల రూపంలో అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

## కూటమి పాలనలో అర్హుల గడప వద్దకే సంక్షేమం

**●ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 4వ డివిజన్, NAC కళ్యాణ మండపం వెనుక ఉన్న ప్రకాష్ నగర్ ప్రాంతంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ లబ్ధిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల గడపదాకా చేరుతున్నాయని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత మరియు నమ్మకం కలుగుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా పేదలు, వృద్ధులు, దివ్యాంగులు వంటి అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి పింఛన్లు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తుందని అని ఆమె స్పష్టం చేశారు.

## ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): పేదల సంక్షేమం పట్ల కట్టుబాటును మరోసారి చాటుతూ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వైకుంఠపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానీ సైదాతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమయానికి పెన్షన్ అందడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌లను పెంచడంతో ఇది మంచి ప్రభుత్వం అనే ముద్ర ప్రజల్లో నాటుకుపోయిందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి బలహీన వర్గాలకు పెన్షన్ ఒక ఆర్థిక భరోసా మాత్రమే కాకుండా, జీవనోపాధికి ఆసరాగా నిలుస్తుందని అన్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫించను అందచేస్తాం

**●12వ డివిజన్‌లో లబ్ధిదారులకు స్వయంగా ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఫించన్లు అందచేస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ అశోక్‌నగర్‌లోని శాంతి స్కూల్ రోడ్డులో ఫించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై లబ్ధిదారులకు ఫించన్ల సొమ్మును అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజా సంక్షేమ పథకాలకు నాంది పడిందన్నారు. అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కిలో రూ. 2లకు బియ్యం, పేదలకు ఫించన్లు, జనతా వస్త్రాల పంపిణీ, పేదలకు ఇళ్ళు కేటాయింపు వంటి సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. అన్న నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టి, అమలు చేసిన సంక్షేమ పథకాల అమలును చూసిన తర్వాతే దేశంలోని మిగిలిన రాష్ట్రాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. ఆనాడు రూ. 35తో ప్రారంభమైన ఫించన్లను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 4 వేలు ఇస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫించన్లను అందచేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనుమర్లపూడిలో మంత్రి గొట్టిపాటి ప్రజాదర్బార్

**●సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ.. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): గ్రామీణాభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. శావల్యాపురం మండలం కనుమర్లపూడి గ్రామంలో సుమారు రూ. 2.5 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన 22 నెలల్లోనే అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేశామని తెలిపారు. రైతులకు మొక్కజొన్న మద్దతు ధరపై ముఖ్యమంత్రితో చర్చలు జరిపినట్లు పేర్కొంటూ, త్వరలోనే అనుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వినుకొండలో లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి రూ. 5 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా పేదలకు ఉచిత సౌర విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కారుమంచి బ్రిడ్జి పనులు, భూ సమస్యల పరిష్కారం కూడా వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామాభివృద్ధికి గణనీయమైన నిధులు తీసుకువచ్చామని తెలిపారు. గతంలో మూడు విడతలుగా రూ. 18 లక్షలు, పొలాలకు వెళ్లే మెటల్ రోడ్డు కోసం రూ. 50 లక్షలు మంజూరు చేయించామని గుర్తుచేశారు. ప్రస్తుతం మూడు మండలాలకు ఉపయోగపడే ప్రధాన రహదారి కోసం రూ. 2.5 కోట్లు, మొత్తం రూ. 3.18 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. గ్రామంలో 50 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల వల్ల అగ్ని ప్రమాదాల ప్రమాదం ఉందని, వాటిని తక్షణమే మార్చి సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. వినుకొండ పట్టణంలో లో-వోల్టేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటింటికీ స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన ఏపీటీఎస్ చైర్మన్

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 22వ డివిజన్‌లో ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం హామీలకే పరిమితమైందని విమర్శిస్తూ, సీఎం నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే పెన్షన్‌ను రూ. 4000, వికలాంగులకు రూ. 6000 పెంచి 'చేతల ప్రభుత్వం' అంటే ఏమిటో చాటిచెప్పారని పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల గడప వద్దకే పింఛన్ అందించడం ద్వారా వారి ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే ఈ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని మన్నవ మోహన కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు పేదలకు అండగా నిలుస్తున్నాయి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 6వ లైన్‌లో శుక్రవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావులు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ నెల నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి లబ్ధిదారులకు అందేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతర బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లను సమర్థవంతంగా అందిస్తున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గతంలో పెన్షన్ కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వం నేరుగా ప్రజల గడపకే సంక్షేమాన్ని చేరవేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే వేగేశన అభినందలు

**● మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష**



బాపట్ల (చైతన్యరథం): పదవ తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి బాపట్ల నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను నియోజకవర్గ ఎమ్మెలే వేగేశన నరేంద్ర వర్మరాజు ప్రత్యేకంగా అభినందించారు. పట్టణంలోని భీమావారిపాలెం శ్రీచైతన్య స్కూల్‌లో చదువుతున్న ఆర్. హేమస్విని (596/600) మరియు డి.రుత్విక (596/600) అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన సందర్భంగా, బాపట్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని 'విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' కార్యాలయంలో ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించడం సామాన్యమైన విషయం కాదు. హేమస్విని, రుత్విక సాధించిన ఈ విజయం విద్యార్థుల కష్టానికి, ఉపాధ్యాయుల బోధనకు నిదర్శనం. బాపట్ల నియోజకవర్గ విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోంది. విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ఉన్నత ఆశయాలతో సమాజ సేవలో భాగస్వాములు కావాలి. ప్రతిభ కలిగిన విద్యార్థులకు మా ప్రభుత్వం మరియు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఈ విజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు పాఠశాల యాజమాన్యానికి నా హృదయపూర్వక అభినందనలు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తాం

## పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న టీడీపీ మహానాడు బహిరంగసభకు ఐదు లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నామని పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడించారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేసి సమష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తామని వెల్లడించారు. ఉదయం ఆరు గంటల నుంచే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ ల పంపిణీ పండుగలా జరుగుతోందని పురపాలక మంత్రి నారాయణ వెల్లడించారు. మన్సూర్ నగర్‌లో సామాజిక పెన్షన్ లు పంపిణీ చేశారు. తొలిరోజే 99 శాతం పెన్షన్ లను ప్రతినెలా లబ్ధిదారుల ఇంటిముంగిటికే చేస్తున్నామన్నారు. పెన్షన్ లు అందుకొన్న అవ్వా తాతలు ,అక్క చెల్లెమ్మలు ,దివ్యాంగుల కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. 2024 ఎన్నికల్లో పెన్షన్ మొత్తాన్ని 4 వేలు చేస్తానని, మూడునెలల బ్యాలెన్స్ కూడా కలిపి ఇస్తానని చంద్రబాబు మాట ఇచ్చారని ఆ ప్రకారం వికలాంగుల పెన్షన్లను రూ.6,000కు, కిడ్నీ, కాలేయ, గుండె మార్పిడి, బోదకాలు, మూత్రపిండ వంటి దీర్ఘకాలిక వ్యాధుల పెన్షన్లను రూ.10,000కు పెంచి, జూలై 1 2024 నుండి అమలు చేస్తున్నామన్నారు. పొరుగు రాష్ట్రాలు తెలంగాణాలో 2016 రూపాయలు, తమిళనాడులో 1000 రూపాయలు, కర్ణాటకలో 600 రూపాయలు మాత్రమే సామాజిక పెన్షన్ కింద అందిస్తున్నారన్నారు. వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, జార్ఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో సైతం పెన్షన్ కింద వెయ్యిరూపాయాలే చెల్లిస్తున్నారని వివరించారు. కేంద్రపాలిత ప్రాంతాలు ఢిల్లీ, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్, అరుణాచల్ ప్రదేశ్, చండీఘర్ లక్షద్వీప్, జమ్మూ, కాశ్మీర్, దయ్యూ డామన్‌లో సైతం వెయ్యి నుంచి రెండు వేల ఐదువందల లోపే పెన్షన్లు ఇస్తున్నారన్నారు. నాగాలాండ్, మణిపూర్, అస్సాం, మిజోరాం, ఛత్తీస్ ఘడ్, బీహార్ రాష్ట్రాల్లో 500 రూపాయల లోపే పెన్షన్లు అందిస్తున్నారన్నారు. పరిశ్రమలు వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ పెట్టుబడులు రాబట్టేందుకు కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే అత్యధికంగా 25 శాతం పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చారన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరగబోతున్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతోందన్నారు. నియోజకవర్గ వాసులకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తానన్నారు. అన్ని పనులను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతీ వీధిలో చెట్లు నాటి నెల్లూరుని గ్రీన్ సిటీ గా మారుస్తానన్నారు. చెప్పిన దానికంటే ఎక్కువ చేసి చూపిస్తానన్నారు. వీఆర్సీపై విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారన్నారు. పేదపిల్లల భవిష్యత్తుకు బాటలు



వేయటాన్ని కూడా కొంతమంది జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, నందన్, మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, కార్పొరేటర్ కరీముల్లా, డివిజన్ ప్రెసిడెంట్ ఖలీల్, క్లస్టర్ ఇంచార్జి మొయినుద్దీన్, టీడీపీ పార్లమెంటరీ మైనారిటీ సెక్రటరీ కాలేషా, టీడీపీమహిళా విభాగం నేతలు రేవతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేదవారికీ ఎన్టీఆర్ ఆర్థిక భరోసా

దర్శి (చైతన్యరథం): తాళ్లూరు మండలం, తురకపాలెం గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు మన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి అవ్వ, ప్రతి తాత మొహములో చిరునవ్వులు చూస్తున్నామని నాకెంతో ఆనందంగా ఉందని ఓ మంచి కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా మన కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసానిస్తుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. పేదలకు బడుగులకు బలహీనులకు పెన్షన్ పథకం వరంగా ఉందన్నారు. అర్హులైన వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. రెండేళ్ల కూటమి పాలనలో ఎలా ఉన్నారని వారిని పలకరించారు. ప్రతి అవ్వ చిరునవ్వుతో చంద్రన్న మా ఇంటికి పెద్ద కొడుకు అని క్రమం తప్పకుండా ఒకటవ తేదీ ఇంటికి తీసుకొచ్చి పెన్షన్లు ఇస్తున్నారని ఇచ్చిన హామీని అమలు చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళ మాదిరిగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ఆర్థిక సంక్షోభం నుండి రాష్ట్రాన్ని గట్టిగించి పాలనను గాడిలో పెడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు. అదే స్ఫూర్తితో మనం కూడా ప్రతి ఇంటికి సంక్షేమం అందేలా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా అధికారులు ప్రతి ఇంటికి వెళుతున్నారని తెలుగుదేశం పార్టీ కూటమి నేతలు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కొత్త పెన్షన్లను త్వరలో మంజూరు జరుగుతుందని ముఖ్యమంత్రి దృష్టికి కొత్త పెన్షన్ల మంజూరు చేయాలని కోరామని డాక్టర్ లక్ష్మీ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్, తాళ్లూరు ఎంపీడీఓ అజిత, తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, ఓబుల్ రెడ్డి, మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, కాట్రాజు, నాగరాజు, తురకపాలెం గ్రామ మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, రమేష్, సాగర్ శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్‌బూత్ ఇంచార్జులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పెన్షన్ల పంపిణీ



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని 47వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, 47, 48 క్లస్టర్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో, టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ నేతృత్వంలో పొలిటికల్ బృందం, మహిళా శక్తి వింగ్ తో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రామిక సోదర సోదరీమణుల అంకితభావాన్ని కొనియాడుతూ, కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసేఖర్, కల్వకుంట భాస్కర్‌సిద్ధకళాచారి, సచివాలయ సిబ్బంది వీఆర్వో ప్రశాంతి, వీఆర్వో, చాణిక్య, ప్రమీల, కోకిల, రమ్యలత, మొహమ్మద్ షేక్ మహిళా శక్తి వింగ్, అలేఖ్య, రత్నమ్మ, బి.తులసీ, జీ.లక్ష్మీదేవి పి.సుహాసిని, చైతన్య, సునీత, నాగమణి., కె.గౌరీశంకర్ , నీలకంఠం మునిక్రిష్ణ, కంచి కృష్ణ, మహాబాష , వీరమల్లు చంద్ర, చివకపాటి మధు, కంచి కిరణ్, మునికుమార్, షేక్ ఏజాజ్, బాలాజీ సింగ్, పలూరు విమల, పసుపులేటి పెంచలయ్య, పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమం

## ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

ఒంగోలు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుబడి పనిచేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామంలోని ఎస్టీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వికలాంగులు, వృద్ధులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో



కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పనిచేయడం తెలుగుదేశం పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మించల బ్రహ్మయ్య, వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి హరిబాబు, అడ్వకేట్ మొరుబోయిన వంశీ, నూకసాని నరసిమ్మతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.



మార్కాపురం బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు, గాయపడిన బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు జాయింట్ కలెక్టర్ కలిసి ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డి అందజేశారు.

# కూటమి పాలనలోనే కార్మిక, శ్రామికవర్గాలకు మేలు

## రాయదుర్గం మేడే సభలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడి



రాయదుర్గం (చైతన్యరథం): కూటమి పాలనలోనే కార్మికులు, శ్రామికులకు మెరుగైన ప్రయోజనాలు లభిస్తున్నాయని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మే డే సందర్భంగా శుక్రవారం రాయదుర్గంలో మహనీయుడు, కార్మిక పక్షపాతి, శ్రామిక శ్రేయోభిలాషి నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా నిర్దిష్టమైన పని గంటలు, మెరుగైన వేతనాల కోసం జరిగిన అనేక పోరాటాల ఫలితంగా మే డే ఏర్పడిందని, ఇది కార్మికులందరికీ గొప్ప పండుగ రోజని తెలిపారు. ఈ శుభ సందర్భంలో కార్మికుల మధ్య మే డే వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం, చేనేత కార్మికులకు ప్రోత్సాహకాలు, విద్యుత్ సబ్సిడీలు వంటి పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమంలో కూడా రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉందని, కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. కార్మికులు, శ్రామికులందరూ మెరుగైన జీవితాలు గడపాలని, వారి కుటుంబాల ఆర్థిక స్థితి పెరగాలని లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, నాయకులు పూజారి తిప్పయ్య, గుద్దిటి లోకేష్, బుదురు తిప్పేస్వమి, భలే శంకర్, ఇనాయత్,డబ్బిడి శివ, కొండాపురం శ్రీనివాసులు,ఎల్లప్ప, పోరాళ్ల ధనర్జున, పైతోట అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు బాగుంటేనే దేశ ప్రగతి సాధ్యం

## మేడే సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం (చైతన్యరథం): ఎక్కడైనా కార్మికులు బాగుంటేనే ఆ దేశం, రాష్ట్రం బాగుంటాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వేడుకల్ని అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్మికులతో కలిసి ఈ వేడుకలను జరుపుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కేక్ కట్ చేసి కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. తాను కూడా ఒక కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. కార్మికుని శ్రమ ఎలా ఉంటుందో, కార్మికుడు లేకుంటే ఆ వ్యవస్థ ఎలా దెబ్బతింటుందో తనకు బాగా తెలుసునన్నారు. గతంలో వెట్టిచాకిరి విధానానికి వ్యతిరేకంగా అనేక మంది పోరాడి, ప్రాణాలు అర్పించి.. 8గంటల పని సమయం, పనికి తగిన వేతనం వంటి హక్కులను సాధించుకున్నారన్నారు. ఎక్కడైనా సరే కార్మికులకు చేతినిండా పని ఉంటే.. అక్కడ అభివృద్ధి కనిపిస్తుందన్నారు. గత ఐదేళ్లలో కార్మికులు చీకటి రోజులు చూశారన్నారు. పని లేక చేసినా తగిన వేతనం లేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో అనేక పరిశ్రమలు వస్తున్నాయని.. అన్ని రంగాల్లోని కార్మికులకు పని దొరుకుతోందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# ఆర్టీసీ, ఆటో కార్మికులతో మేడే వేడుకల్లో పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): ఎంతో మంది పోరాటాలతో ప్రాణ త్యాగం చేసి తెచ్చిన స్వాతంత్రమే మేడే అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో జరిగిన మేడే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసీ కార్మికులతో కలిసి మేడే వేడుకలు జరుపుకున్నారు. యూనియన్ నాయకులతో జెండా ఆవిష్కరణ చేసి.. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆర్టీసీ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత బస్టాండ్ వద్ద నవ్యాంధ్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హిందుస్థాన్ ఆటో స్టాండ్ లో జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ కూడా జెండా ఆవిష్కరణ చేసి.. కేక్ చేసి ఆటో కార్మికులకు అందజేశారు. అనంతరం శ్రీరామ్ స్వయంగా ఆటో నడుపుతూ పట్టణ వీధుల్లో సందడి చేశారు. మేడే వేడుకల్లో శ్రీరామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ 1886లో కార్మికుల వెట్టి చాకిరీ, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం.. ప్రపంచ వ్యాప్తంగా ఒక జ్వాలలా రగిలిందన్నారు. రష్యాలో ప్రారంభమైన ఈ పోరాటం చికాగో వరకు ప్రకంపనలు సృష్టించిందన్నారు. ఎంతో మంది కార్మికులు ప్రాణ త్యాగం చేసి హక్కులు సాధించుకున్నారన్నారు. ఇది కార్మికులకు స్వాతంత్రం లాంటిదన్నారు. 8గంటల పని సమయం, పనికి తగిన వేతనం వంటివి సాధించారన్నారు. అది నేటికీ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో హక్కుగా అమలవుతోందన్నారు. మరోవైపు ఆర్టీసీ కార్మికులు ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో అత్యంత కష్టమైన పని ఆర్టీసీలో ఉంటుందన్నారు. అందుకే అక్కడ పని చేసే కార్మికులకు అండగా ప్రభుత్వం ఉందన్నారు. మహిళలకు మెటర్నటీ శెలవుల్ని రెండు నెలలు పెంచిందన్నారు. ఇటు ఆటో డ్రైవర్లు సమాజంలో ఎంతో విలువైన సేవలందిస్తున్నారన్నారు. ఆసుపత్రికి వెళ్లాలన్నా, బడికి వెళ్లాలన్నా ఏ అత్యవసర సమయంలో అయినా సరే.. మనకు కనిపించేది ముందుగా ఆటోలేనన్నారు. అలాంటి ఆటో కార్మికులకు కూడా ప్రభుత్వం సాయం అందిస్తోందన్నారు. జిల్లాలో అత్యధికంగా కార్మికులు ఉన్న ప్రాంతం ధర్మవరమేనన్నారు. ఇక్కడ చేనేతలతో పాటు అనేక వర్గాల కార్మికులు ఉన్నారన్నారు. చేనేతలకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం హ్యాండ్ లూమ్ కార్మికుల 200యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాలకు 500యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తోందన్నారు.




వాల్మీకుల సంస్థ అధినేత టిడిపి నాయకులు డా పి.వి.పవన్ కుమార్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని కదిరి పట్టణ వాల్మీకి స్కూల్ విద్యా సంస్థల విద్యార్థులు పదవ తరగతి 2026 పరీక్షలలో అత్యున్నత మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించి అభినందించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పి.జయరాం రెడ్డి, పి.అనిల్ కుమార్ రెడ్డి, వాల్మీకి అధ్యాపకుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హిందూపూర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ ని కింద మంజూరైన.6,30,848 రూపాయల చెక్కులను పెనుగొండ పట్టణంలోని పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో అందజేసిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి.


# సామాజిక సేవలో భాగస్వాములు కండి

## రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపు

రాయదుర్గం (చైతన్యరథం): నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పదవీ విరమణ పొందిన సిడిపిఓ పద్మావతికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని మద్యనేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన పద్మావతి పదవీ విరమణ సత్కార సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పద్మావతి లాంటి పట్టుదల, క్రమశిక్షణ కలిగిన అధికారి పదవీ విరమణ పొందడం ఐసీడీఎస్ విభాగానికి తీరని లోటని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆమె అందరినీ కలుపుకొని వెళ్తూ మెరుగైన ఫలితాలు సాధించారని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది సహజ ప్రక్రియ అని, ఆమె శేష జీవితాన్ని సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గంలో బాల్య వివాహాలను అరికట్టడం, బాలికా విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్తులో ఆమె ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే కోరారు.



# ఇంటి నుంచే అంతర్జాతీయ వ్యాపారం



## ప్రవాసాంధ్రులకు సరికొత్త వేదిక: Timpex.club

### గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదగాలి: ఏపీఎన్ఆర్‌టీఎస్ చైర్మన్ రవి వేమూరి పిలుపు

**అమరావతి (చైతన్యరథం):** తెలుగువారు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రపంచ స్థాయి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఏపీఎన్ఆర్‌టీఎస్ సరికొత్త వేదికను సిద్ధం చేసింది. విదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులతో పాటు రాష్ట్రంలోని యువత, మహిళలు, గృహిణులు సైతం అంతర్జాతీయ వాణిజ్యంలో రాణించేందుకు Timpex.club అనే వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసింది.

**ఏమిటీ Timpex.club**

అంతర్జాతీయ ఎగుమతులు, దిగుమతులు, ట్రేడింగ్‌లో తెలుగువారి భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ క్లబ్ ప్రధాన ఉద్దేశం. దీని ప్రత్యేకతలు ఇవే:

శిక్షణ, మార్గదర్శకత్వం: అంతర్జాతీయ వాణిజ్యంపై అవగాహన లేని వారికి 'గైడెడ్ ట్రేడింగ్' (Guided Trading) ద్వారా పూర్తిస్థాయి శిక్షణ ఇస్తారు.

తక్కువ పెట్టుబడి: తయారీ రంగంలా భారీ యంత్రాలు, మౌలిక వసతులు అవసరం లేకుండానే, కేవలం ట్రేడింగ్ ద్వారా వ్యాపారం ప్రారంభించవచ్చు.

ఇంటి నుంచే నిర్వహణ: గృహిణులు, ఉద్యోగులు తమ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్ వ్యాపారంగా దీనిని నిర్వహించుకోవచ్చు.

**గుజరాతీలు, తమిళుల తరహాలో బలమైన నెట్‌వర్క్**

వ్యాపార రంగంలో గుజరాతీలు, తమిళులు ప్రపంచవ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ కలిగి ఉన్నారు. అదే తరహాలో తెలుగువారు కూడా గ్లోబల్ కమ్యూనిటీ లీడర్లుగా ఎదగాలని ఏపీఎన్ఆర్‌టీఎస్ చైర్మన్ రవి వేమూరి ఆకాంక్షించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ నుంచి రొయ్యలు, గుంటూరు మిర్చి వంటి ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని, రాబోయే రోజుల్లో చిన్న చిన్న వస్తువుల నుంచి భారీ ఉత్పత్తుల వరకు ప్రతీదీ అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలని ఆయన ఆకాంక్షించారు.

ఉద్యోగ వేటలో కాకుండా సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి ఇది మంచి వేదిక. ఇంట్లో పనులు చూసుకుంటూనే ఆర్థికంగా నిలదొక్కుకోవాల నుకునే మహిళలకు అద్భుతమైన అవకాశం. తమ పంట ఉత్పత్తులకు అంతర్జాతీయ ధరలు పొందాలనుకునే రైతులకు ప్రత్యక్ష మార్గం.

**ప్రభుత్వ సహకారం**

ఎల్‌పీజీ (లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) యుగంలో అవకాశాలు మెండుగా ఉన్నాయి. వాటిని ఎలా అందిపుచ్చుకోవాలో Timpex.club నేర్పిస్తుంది. ఒప్పందాలు చేసుకోవడం, నాణ్యతా ప్రమాణాలు పాటించడం, సురక్షితమైన లావాదేవీలు నిర్వహించడంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ పూర్తి సహకారం అందిస్తుంది. తెలుగు వారందరినీ ప్రపంచంలోనే నెం.1గ్లోబల్ కమ్యూనిటీగా తీర్చిదిద్దే ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రవి వేమూరి కోరారు.

'టాటా' ఆధ్వర్యంలో విద్యార్థులకు

## ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్‌క్యాంప్

**నార్త్ కరోలినా:** నార్త్ కరోలినాలోని ట్రయాంగిల్ ఏరియా తెలుగు అసోసియేషన్ (TATA) మిడిల్ స్కూల్ విద్యార్థుల కోసం అద్భుతమైన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్‌క్యాంప్ నిర్వహిస్తోంది. విద్యార్థుల్లో సృజనాత్మకత, వ్యాపార ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.

మొత్తం 7 సెషన్లు ఉంటాయి. మే 2వ తేదీన మొదటి సెషన్ ప్రత్యక్షంగా (In-person) ప్రారంభమవుతుంది. తర్వాతి 5 సెషన్లు ప్రతి శనివారం వర్చువల్ పద్ధతిలో జరుగుతాయి. జూన్ 13న చివరి 'పిచ్ సెషన్'ను ప్రత్యక్షంగా నిర్వహిస్తారు.

**సమయం:** ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.

**ఫీజు:** ఈ ప్రోగ్రాం కోసం రుసుము $30. పూర్తి ఏడాది TLA ప్రోగ్రామ్‌ల యాక్సెస్ కోసం టాటా సభ్యులకు $75, సభ్యులు కాని వారికి $90 రుసుము ఉంటుంది.

**బహుమతులు:** ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందిస్తారు.

ఆసక్తి గల వారు inyurl.com/TLABOOTCAMP2026 లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం ట్రయాంగిల్ తెలుగు అసోసియేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.

ఈ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్‌క్యాంప్ కార్యక్రమాన్ని TLA బోర్డు నుంచి చైర్ శ్రీనివాస్ తెన్నేటి, కో-చైర్ మురళి మోహన్ అరవపల్లి, డైరెక్టర్ నాగ గొంధి పర్యవేక్షిస్తున్నారు. 2026 టాటా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ముఖ్య సభ్యులైన ప్రెసిడెంట్ వినోద్‌కుమార్ కట్రగంట, వైస్ ప్రెసిడెంట్ నాగ గొంధి, సెక్రటరీ వెంకట్ కోగంటి, ట్రెజరర్ హేమ దాసరి ఈ కార్యక్రమ నిర్వహణలో ప్రధాన బాధ్యతలు వహిస్తున్నారు.






## ఐర్లాండ్‌లో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

### ఘనంగా వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి

**డబ్లిన్:** ఐర్లాండ్‌లోని శ్రీవాసవి సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. విశ్వరూపిణి, అనంతకోటి బ్రహ్మాండనాయకి అయిన అమ్మవారి జయంతిని పురస్కరించుకుని స్థానిక VHCCI ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తొలుత గణపతి ప్రార్థనతో పూజలను ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. "జై జై వాసవి మాత" నినాదాల మధ్య అమ్మవారి పల్లకి సేవ కనుల పండువగా జరిగింది. ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్వహించిన 'ఛత్ర సహిత రాజోపచార పల్లకి సేవ' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సనాతన ధర్మంలో గో పూజకు ఉన్న ప్రాముఖ్యతను చాటుతూ శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. భక్తులు గోమాతను, దూడను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. వాసవీ మాత స్వరూపాలైన కన్యకలకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం దుర్గా సహిత వాసవి అమ్మవారి కుంకుమార్చనలో దంపతులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.



పిల్లలకు మన సంస్కృతిని పరిచయం చేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన పలు కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర వేషధారణలతో పాటు అష్టలక్ష్మి అవతారాల్లో దర్శనమిచ్చి లక్ష్మీతత్వాన్ని వివరించారు. జ్యోతి గోస్వామి నృత్య ప్రదర్శన, మహిళల భక్తి గీతాలు, పిల్లలు పాడిన అన్నమాచార్య సంకీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దైనందిన జీవితంలో మన సంప్రదాయాలను ఎలా కొనసాగించాలో వివరిస్తూ పిల్లలు చేసిన ప్రదర్శన, మంత్రపుష్పం పఠనం భక్తులను మంత్రముగ్ధం చేశాయి.

కార్యక్రమం చివరలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ వేడుకకు సహకరించిన ఉభయ దాతలకు, వ్యాపార సంస్థల యజమానులకు పినాక శర్మ వేద ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సేవాదళ సభ్యులను, వాలంటీర్లను , హాజరైన భక్తులందరినీ శ్రీ వాసవీ సమాఖ్య ఐర్లాండ్ నిర్వాహకులు అభినందించారు.



రేపు శాన్ డియాగోలో

## ఉగాది సంబరాలు

**శాన్ డియాగో:** శాన్ డియాగో తెలుగు అసోసియేషన్ (SANTA) ఆధ్వర్యంలో 'ఉగాది ఉల్లాసం' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరగనున్నాయి.

తేదీ: మే 3, ఆదివారం

సమయం: మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి ఏడు గంటల వరకు.

వేదిక: కాలిఫోర్నియా సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ (340 N Escondido Blvd, Escondido, CA).

**కార్యక్రమ విశేషాలు:**

స్థానిక కళాకారులు ప్రదర్శించే 35కు పైగా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించనున్నాయి. ఈ వేడుకలో ప్యారడైజ్ బిర్యానీ పాయింట్, కర్రీ పిజ్జా పాయింట్ వారు ప్రత్యేక ఆహార భాగస్వాములుగా ఉండి రుచికరమైన విందు అందించనున్నారు. ఈవెంట్ ప్రాంగణంలో ప్రత్యేక బజార్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

**రిజిస్ట్రేషన్ వివరాలు:**

ఈ వేడుకకు హాజరుకావాలనుకునే వారు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. వేదిక వద్ద టికెట్ల విక్రయం ఉండదు. ఆసక్తి గల వారు www.manasanta.org వెబ్‌సైట్ ద్వారా లేదా ఇమేజ్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి టికెట్లు పొందవచ్చు.

ఈ కార్యక్రమానికి గ్రాండ్ డోనర్‌గా మిస్టర్ చంద్రశేఖర్ రెడ్డి (SANTA చైర్మన్), డోనర్‌గా డాక్టర్ స్మితారెడ్డి (వీణ) వ్యవహరిస్తున్నారు. రవి (ప్రెసిడెంట్), మంజు (వైస్ ప్రెసిడెంట్), రామ్ (సెక్రటరీ) నేతృత్వంలోని టీమ్ వేడుకలను పర్యవేక్షిస్తోంది.



# సీఎం మమత కదలికలపై నిఘా



బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కదలికలపై నిఘా ఉంచామని ప్రతిపక్ష నేత సువేందు అధికారి పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలకు ముందు ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసేందుకు ఈ చర్యలు చేపట్టామన్నారు. గురువారం మమత భవానీపూర్‌లోని ఓ ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్లో దాదాపు 4గంటల పాటు ఉండి.. తెల్లవారుజామున 12:07 గంటలకు అక్కడి నుంచి వెళ్లిపోయారని అన్నారు. ఆమె అక్కడ ఉన్నంత సేపు తమ ఏజెంట్ దీదీ కదలికలను గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇతర ప్రాంతాల్లోని స్ట్రాంగ్ రూమ్ల వద్ద కూడా తమ నేతలు నిఘా ఉంచారని తెలిపారు. ఈ మేరకు భవానిపూర్ స్ట్రాంగ్ రూమ్లో మమత ఉన్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆమె ఎంత ప్రయత్నం చేసినా.. నిబంధనలు ఉల్లంఘించకుండా తాము అడ్డుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ అనంతరం ఈవీఎంల నిర్వహణలో భారీ లోపాలు చోటుచేసుకున్నాయని టీఎంసీ ఆరోపించిన నేపథ్యంలో సువేందు ఈ వ్యాఖ్యలు చేశారు. మమతా బెనర్జీ సొంత నియోజకవర్గమైన భవానిపూర్ నుంచే సువేందు భాజపా తరపున పోటీ చేశారు.

# పెట్రో మంటలు అనివార్యం

## సమర్థించుకున్న పెట్రోలియంశాఖ సహాయ మంత్రి సురేష్ గోపి



పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ఉంటుందని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. విపక్షాలు కూడా ఇదే వాదన చేస్తున్న వేళ వాణిజ్య సిలిండర్ ధర భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సమీప భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కొట్టిపారేయలేమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగినప్పటికీ, నాలుగేళ్లుగా రిటైల్ ధరలు సవరించకపోవడం వల్ల నష్టాలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశాన్ని తోసిపుచ్చలేమని పేర్కొన్నాయి. హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రాకపోకలపై ఆంక్షలు, అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు కొలిక్కి రాకపోవడంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల బ్యారెల్ ధర 126 డాలర్లకు చేరుకుంది. నాలుగేళ్లలో ఇదే గరిష్టం. ఆ తర్వాత కొంత తగ్గి ప్రస్తుతం 110 డాలర్లపైనే కొనసాగుతోంది. మరోవైపు వాణిజ్య సిలిండర్ ధరను పెంచడాన్ని పెట్రోలియంశాఖ సహాయ మంత్రి సురేష్ గోపి సమర్థించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# సీఎం సతీమణిపై ఆరోపణలు చేసిన పవన్ ఖేరాకు బెయిల్

## షరతులతో మంజూరు చేసిన కోర్టు



కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరాకు భారీ ఊరట లభించింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ భార్యపై వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ జారీ చేసింది. ఈ క్రమంలో ఖేరాకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. అస్సాం సీఎం సతీమణి రిణికి భూయాన్ శర్మకు పలు పాస్పోర్టులు, విదేశాల్లో ఆస్తులు ఉన్నాయంటూ ఖేరా చేసిన ఆరోపణలపై ఆమె ఫిర్యాదు మేరకు గువాహటిలో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పవన్ ఖేరా చేసిన అభ్యర్థనను గువాహటి హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా విచారణకు సహకరించాలని, పిలిచినప్పుడు పోలీసులు ముందు హాజరుకావాలని పవన్ఖరాను న్యాయస్థానం ఆదేశించింది. సాక్ష్యాలు తారుమారు చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని పేర్కొంది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని కూడా స్పష్టం చేసింది. ఇక, విచారణ సమయంలో అవసరమని భావిస్తే.. అదనపు షరతులు విధించే స్వేచ్ఛ ట్రయల్ కోర్టుకు ఉందని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.



# నేడు అలర్ట్ వ్యవస్థ పరీక్ష

## దేశవ్యాప్తంగా అప్రమత్తం

జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం దేశవ్యాప్తంగా సెల్ బ్రాడ్కాస్ట్ అలర్ట్ వ్యవస్థ పరీక్షను నిర్వహించనున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రాజధాని నగరాల్లో ఈ పరీక్ష చేపట్టనున్నారు. సరిహద్దు ప్రాంతాలు, ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో దీనికి మినహాయింపునిచ్చారు. పరీక్ష సమయంలో ప్రజలకు తమ మొబైల్ ఫోన్లలో అత్యవసర అలర్ట్ నోటిఫికేషన్ వస్తుంది. గట్టిగా శబ్దం లేదా వైబ్రేషన్తో ఇది రావచ్చు. అలర్ట్ వ్యవస్థ సమర్థతను పరీక్షించేందుకు పంపించే సందేశం ఇదని.. ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదని అధికారులు వివరించారు. అత్యవసర సమయాల్లో కీలక సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేయడమే దీని ప్రధాన ఉద్దేశం.

# తక్షణం ఎఫ్‌ఎటీఎల్ నిబంధనల అమలు

## ఎయిర్‌లైన్స్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్



పైలట్లకు తప్పనిసరిగా విశ్రాంతి కల్పించేందుకు రూపొందించిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలు అమల్లోకి రాకపోవడంపై ఎయిర్లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తంచేసింది. విమాన ప్రయాణంలో పైలట్లు అనారోగ్యానికి గురవడం, మరణించడం వంటి విషయాలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు లేఖ రాసింది. ఇటీవల విధుల్లో ఉండగానే పలువురు పైలట్లు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో విమాన భద్రత, నియంత్రణ, విమాన సిబ్బంది శ్రేయస్సు వంటి విషయాల్లో ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలు విజ్ఞప్తులు చేసినప్పటికీ.. పైలట్లకు తప్పనిసరిగా విశ్రాంతి కల్పించే నిబంధనలను నిరంతరం వాయిదా వేయడం వల్లే ఈ సమస్యలు తలెత్తుతున్నాయని పైలట్స్ అసోసియేషన్ పేర్కొంది. విమానయాన సంస్థలకు నిరంతరం మినహాయింపులను మంజూరుచేస్తుండడం ఎఫ్ఎటీఎల్ నిబంధనలను నీరుగార్చిందని తెలిపింది. తాత్కాలిక చర్యలుగా ప్రవేశపెట్టిన ఈ సడలింపుల వల్ల పైలట్లకు విశ్రాంతి ఉండట్లేదని పేర్కొంది. దీనివల్ల వారు మానసికంగా, శారీరకంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. ఎఫ్ఎటీఎల్ నిబంధనలను వెంటనే అమలుచేయడానికి మార్గదర్శకాలు రూపొందించాలని డీజీసీఏను కోరింది.

# 15 కేంద్రాల్లో రీపోలింగ్

## పశ్చిమ బెంగాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



పశ్చిమ బెంగాల్‌లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. డైమండ్ హార్బర్లోని 4, మగ్రాహట్ పశ్చిబ& 11బూత్లలో శనివారం తిరిగి పోలింగ్ చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ బూత్‌లన్నీ దక్షిణ 24 పరగణాల జిల్లా పరిధిలోకి వస్తాయి. బుధవారం జరిగిన రెండో దశ పోలింగ్‌లో మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పోటీ చేస్తున్న డైమండ్ హార్బర్ ప్రాంతంతో పాటు మగ్రాహట్ పశ్చిమలోని పలు బూత్‌లలో ఈవీఎం బటన్లను టేప్తో కప్పి ఉంచినట్లు భాజపా ఆరోపించింది. పలు పోలింగ్ బూత్‌లలో 'కమలం గుర్తు కనిపించకుండా చేసి, ఓటేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని భాజపా ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఘటనపై దర్యాప్తు చేసిన ఈసీ ఆయా పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఫల్తా నియోజకవర్గంలోని మరో 30 బూత్‌లలో కూడా మళ్లీ పోలింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే దీనిపై ఈసీ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# పంజాబ్ అసెంబ్లీలో దుమారం

## సీఎం తాగొచ్చారని విపక్షాల యాగీ

పంజాబ్ అసెంబ్లీలో దుమారం చెలరేగింది. సీఎం భగవంత్మాన్ మద్యం తాగి వచ్చారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. మే డే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సీఎం మాట్లాడుతూ పలుమార్లు తడబడ్డారని అన్నారు. సభ్యులందరికీ బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని స్పీకర్‌ను కోరారు. భగవంత్మాన్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సమయంలో ఆయన మద్యం మత్తులో ఉన్నారని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరోపించడంతో ఈ వివాదం చెలరేగింది. సీఎం అసెంబ్లీలో మాట్లాడుతున్న వీడియోను శిరోమణి అకాలీదళ్ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్గా మారింది. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మద్యం సేవించి అసెంబ్లీకి రావడం సిగ్గుచేటని ఆ పార్టీ విమర్శించింది. నిజానిజాలు బయట పెట్టడానికి ప్రజల సమక్షంలో భగవంత్మాన్కు డోప్ టెస్ట్ నిర్వహించాలని డిమాండ్ చేసింది.



# ఇరాన్‌తో చేసేది యుద్ధమే కాదు



అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణలు ప్రపంచాన్ని ఇంధన సంక్షోభంలోకి నెడితే.. అసలు తాము చేసేది యుద్ధమే కాదనే అర్థంలో ట్రంప్ యంత్రాంగం మాట్లాడుతోంది. అమెరికా ఇరాన్‌తో యుద్ధం చేయట్లేదని అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ వ్యాఖ్యలు చేశారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దీనిని యుద్ధంగా పరిగణించడం లేదని చెప్తూ.. ఈ మాట అన్నారు. అసలు ఈ వ్యాఖ్యలు ఎందుకు చేస్తున్నారంటే..? "ప్రస్తుతం మనం ప్రత్యక్షంగా బాంబు దాడులు, కాల్పుల్లాంటివి ఏమీ చేయడం లేదని నేను అనుకుంటున్నాను. శాంతి ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. హర్మూజ్ జలసంధి వద్ద పహారా కాస్తున్నాం. శాంతి కోసం ప్రయత్నిస్తున్నాం" అని జాన్సన్ మాట్లాడారు. దీనికి ముందు ట్రంప్ శ్వేతసౌధంలో మాట్లాడుతూ.. "సైనికచర్య జరుగుతున్నప్పటికీ.. గత రెండు నెలల్లో ఇరాన్ 42 వేలమందిని చంపేసింది. కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అందుకే దీనిని మేం యుద్ధం అని పిలవం. నేను సైనిక చర్యనే ఇష్టపడతాను. ఇరాన్ ఒప్పందం కోసం తహతహలాడుతోంది. వారి ఆర్థికవ్యవస్థ పతనమవుతోంది. దిగ్బంధనంతో చమురు నుంచి వారికి ఎలాంటి డబ్బు రావడం లేదు. అది పనిచేస్తుందని ఆశిస్తున్నాం" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల డెడ్‌లైన్ నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది.

## కొత్త వ్యాఖ్యలు వినిపిస్తోన్న అమెరికా

### 60 రోజుల డెడ్లైన్ ఏంటి..?

అమెరికా నిబంధనల ప్రకారం.. యుద్ధాన్ని ప్రకటించే అధికారం కేవలం అగ్రరాజ్య పార్లమెంటు (కాంగ్రెస్)కు మాత్రమే ఉంది. అధ్యక్షుడికి లేదు. అందుకే... అమెరికా అధ్యక్షులు ఏ దేశంపై పోరుకు వెళ్లినా తాము సైనిక చర్య చేపట్టామని చెప్తుంటారు. అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం పొందకుండా సైన్యాన్ని అలా వాడటానికి వారికున్న గరిష్ఠ గడువు 60 రోజులే. శ్వేతసౌధం నుంచి అమెరికా చట్టసభకు అధికారికంగా సమాచారం అందిన ప్రకారమైతే.. మే ఒకటితో ఆ గడువు ముగుస్తుంది.

మామూలుగా శత్రు భూభాగంలోకి తమ సైనిక దళాలను పంపిన 48 గంటల్లోగా కాంగ్రెస్‌కు ఆ విషయాన్ని అధ్యక్షుడు తెలపాలి. 60 రోజుల్లోగా కాంగ్రెస్ ఆమోదం తెలిపి- అలా వచ్చిన సమాచారాన్ని అధికారికం చేయాలి. లేదంటే ఆలోగా సైనిక చర్య ఆగిపోవాలి. యుద్ధాన్ని విరమించి సైనికులను సురక్షితంగా తెచ్చేందుకని చెప్పి మరో 30 రోజుల గడువు తీసుకోవచ్చు. ఈ నిబంధనలను ట్రంప్ యంత్రాంగం పాటిస్తుందా? లేక దాట వేసేందుకు ఏదైనా కారణం చెప్తుందా..? అన్నది వేచిచూడాలి.

# అమెరికానుంచి ఇజ్రాయెల్‌కు భారీ సైనిక సామగ్రి

### ఇరాన్‌పై అమెరికా భారీ దాడులకు సన్నద్ధమవుతున్నట్టా?

అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అమల్లోకి ఉన్నప్పటికీ ఇరుదేశాల పరస్పర హెచ్చరికలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ అమెరికా నుంచి ఇజ్రాయెల్‌కు భారీగా సైనిక సామగ్రి చేరుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇరాన్‌పై మరోసారి భీకర దాడులకు అగ్రరాజ్యం సిద్ధమవుతోందనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఇటీవల 24 గంటల వ్యవధిలోనే అమెరికానుంచి 6500 టన్నుల సైనిక సామగ్రి అందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. రెండు కార్గో నౌకలు, పలు విమానాల్లో ఈ సామగ్రి వచ్చింది. ఈ కార్గో నౌకలు అష్దోద్, హైఫా పోర్టుల్లో ఉన్నాయి. వీటిల్లో భూతల, గగనతల దాడులకు వినియోగించే ఆయుధాలు, మందుగుండు సామగ్రి, మిలిటరీ ట్రక్కులు, జాయింట్ లైట్ టాక్టికల్ వెహికల్స్ వంటివి ఉన్నాయి. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై తాము చేపట్టిన 'ఆపరేషన్ రోరింగ్ లయన్' ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 1,15,600 టన్నుల సైనిక సామగ్రిని అమెరికా పంపించినట్టు ఇజ్రాయెల్ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఏ క్షణమైనా శత్రువులను ఎదుర్కొనేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ పేర్కొనడం గమనార్హం.

### ట్రంప్ ముందుకు కొత్త ప్లాన్..

మరోవైపు, ఇరాన్‌పై సైనిక చర్యకు సంబంధించిన అమెరికా సెంట్రల్ కమాండ్ కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. వీటిని ఇప్పటికే అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వివరించినట్టు సమాచారం. ఇరాన్



మౌలిక సదుపాయాలే లక్ష్యంగా స్వల్ప వ్యవధిలో అత్యంత శక్తిమంతమైన దాడులు చేయాలని ఈ ప్లాన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ తరహా దాడులతో టెహ్రాన్ చర్చలకు రాక తప్పని పరిస్థితి ఉంటుందని అమెరికా భావిస్తోంది. ఇక, హర్మూజ్ జలసంధిలో కొంత భాగాన్ని తమ నియంత్రణలోకి తీసుకునే అంశాన్ని కూడా అగ్రరాజ్య సెంట్రల్ కమాండ్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాలను పూర్తిగా వదిలేయాలని ట్రంప్ ముందునుంచీ డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే టెహ్రాన్‌వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియంను ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని అగ్రరాజ్యం భావిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక ఆపరేషన్ చేపట్టే అంశాన్నీ అమెరికా యోచిస్తోంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. ఇరాన్‌పై మళ్లీ భీకరస్థాయిలో దాడులు జరుగుతాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# జైలునుంచి గృహనిర్బంధానికి.. సూకీ



మయన్మార్ నేత ఆంగ్ సాన్ సూకీని గృహనిర్బంధంలోకి తరలించారు. ఈ విషయాన్ని ఆ దేశ మీడియా వెల్లడించింది. 80 ఏళ్ల నోబెల్ గ్రహీత సూకీ చాన్నాళ్లనుంచి జైలులో ఉన్నారు. దేశరాజధాని నైపియితాలో ఉన్న జైల్లో ఆమెను ఇన్నాళ్లు నిర్బంధించారు. 2021లో మిలిటరీ తిరుగుబాటు తర్వాత ఆమెను కస్టడీలోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే శిక్షాకాలంలోని మిగితా సమయాన్ని సూకీ తన ఇంటిలోనే గడపనున్నట్టు మిలిటరీ నేత మిన్ ఆంగ్ హయింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. 2015లో ఆంగ్ సాన్ సూకీ మయన్మార్‌లో అధికారాన్ని చేపట్టారు. అంతకుముందు ఆమె ఆ దేశ ప్రజాస్వామ్య కార్యకర్తగా పోరాటం చేశారు. సుమారు 15 ఏళ్లపాటు ఆమె హౌజ్ అరెస్టులోనే ఉన్నారు. సూకీవద్ద ఇద్దరు సైనికాధికారులు ఉన్న ఫోటోను తాజాగా రిలీజ్ చేశారు. దానిపై ఆమె కుమారుడు కిమ్ ఆరిస్ స్పందించారు. తన తల్లి బ్రతికి ఉన్నట్టు తన వద్ద ఆధారాలు లేవని ఆరోపించారు. ప్రభుత్వం రిలీజ్ చేసిన ఫోటో 2022లో తీశారని, అది అర్థం లేని ఫోటో అని ఆయన అన్నారు. సూకీతో నేరుగా మాట్లాడేవరకు ప్రస్తుత పరిస్థితుల్ని నమ్మలేరన్నారు. అవినీతి, ఎన్నికల ఫ్రాడ్‌కు పాల్పడిన కేసుల్లో ఆమెకు 27 ఏళ్ల శిక్ష పడింది. అయితే తగ్గించిన శిక్షా కాలాన్ని బట్టి ఆమె ఇంకా 18 ఏళ్లు శిక్షను అనుభవించాల్సి ఉన్నది.

# అమెరికాకు వంద బిలియన్ల నష్టం

### ఖర్చుపై పెంటగాన్‌వి అబద్ధాలు: ఇరాన్



ఇరాన్‌తో చేస్తున్న యుద్ధం కారణంగా తమ దేశానికి 25 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 2.30లక్షల కోట్లు) ఖర్చయినట్టు ఇటీవల అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఖండించారు. యుద్ధ ఖర్చును అమెరికా తక్కువ చేసి చూపిస్తోందన్నారు. ఇప్పటికే అమెరికాకు 100 బిలియన్ డాలర్ల (సుమారు రూ.9 లక్షల కోట్లు) మేర నష్టం వాటిల్లిందని అన్నారు. "ఖర్చుపై పెంటగాన్ అబద్ధాలు చెబుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కారణంగా అమెరికాకు భారీగా నష్టం వాటిల్లింది. ఈ యుద్ధ ప్రభావం అమెరికా పన్ను చెల్లింపుదారులపై పరోక్షంగా చాలా ఉంది. ప్రతి అమెరికా కుటుంబంపైనా ఆర్థిక భారం పడుతోంది. ఇజ్రాయెల్ ఫస్ట్ అంటే అమెరికా లాస్ట్ అని అర్థం" అని అరాగ్చీ పేర్కొన్నారు.

# ఈసారైనా నోబెల్ వరిస్తుందా?

### ట్రంప్ పేరుతో మళ్లీ మొదలైన చర్చ



ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'నోబెల్ శాంతి బహుమతి-2026కి సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. దీంతో ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై అందరి దృష్టి పడింది. శాంతి బహుమతి కోసం నార్వేజియన్ నోబెల్ కమిటీకి 287 నామినేషన్లు రాగా.. అందులో ట్రంప్ పేరు కూడా ఉండొచ్చని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీంతో ఈసారైనా ట్రంపును శాంతి బహుమతి వరిస్తుందా అనే చర్చ మొదలైంది. 208మంది వ్యక్తులు, 79 సంస్థలనుంచి నామినేషన్లు వచ్చినట్టు గురువారం నోబెల్ కమిటీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇందులో ట్రంప్ పేరు కూడా ఉండొచ్చని తెలుస్తోంది. ఆయనతోపాటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ, పర్యావరణ ఉద్యమకారిణి గ్రేటా థన్బర్గ్, ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా అల్బనీస్ సహా మరికొంతమంది పేర్లు ఇందులో ఉన్నట్లు సమాచారం. నామినేషన్లకు సంబంధించిన పేర్లను కమిటీ అత్యంత రహస్యంగా ఉంచుతారు గనక.. ఈ పేర్లకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ లేదు.

### ఇరాన్ యుద్ధం వేళ.. శాంతి వరిస్తుందా?

ఎనిమిది యుద్ధాలు ఆపానని ప్రకటించుకుంటూ.. నోబెల్ శాంతి బహుమతిపై గతేడాది ట్రంప్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇజ్రాయెల్, రష్యా, పాకిస్థాన్ సహా పలు దేశాలు, అనేకమంది వ్యక్తులు ఆయన పేరును ప్రతిపాదించారు. చివరికి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడోకు అది దక్కడంతో ట్రంప్‌నకు నిరాశ తప్పలేదు. తాజాగా వచ్చిన నామినేషన్లలో కూడా ట్రంప్ పేరున్నట్టు ప్రచారం జరుగుతుంది. అయితే, ఈ ఏడాది ప్రారంభంలో ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై ట్రంప్ భీకర యుద్ధానికి దిగారు. ఈ యుద్ధంలో వేలమంది ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ.. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, శాంతి చర్చలకు చేసిన ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. ఈ తాజా పరిణామాల నేపథ్యంలో ట్రంప్ కలలు కంటున్న శాంతి బహుమతి ఆయన్ను వరిస్తుందా? లేదా? అనేది చూడాలి. కాగా.. 2026 నోబెల్ శాంతి బహుమతి అక్టోబరు 9న ప్రకటిస్తారు. డిసెంబరు 10న ఓస్లోలో దీన్ని ప్రదానం చేయనున్నారు. ఈ నామినేషన్ల సమర్పణ గడువు జనవరి 31నే ముగిసింది.

# రాహుల్, నిశాంక్ మెరుపులు



### ఢిల్లీ ధాటికి రాజస్థాన్ విలవిల - 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఊదిపారేసిన క్యాపిటల్స్

ఐపీఎల్ 2026లో భాగంగా జరిగిన హై-స్కోరింగ్ థ్రిల్లర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు అత్యంత సునాయాసంగా ఛేదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. 226 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 19.1 ఓవర్లలోనే కేవలం 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. రాహుల్ 75, నిశాంక్ 62 పరుగులతో రాజస్థాన్ బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు 7 వికెట్ల తేడాతో విజయాన్ని అందించారు.

జైపూర్: ఐపీఎల్ 2026లో భాగంగా జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన 43వ మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో పరాజయం పాలై ఒత్తిడిలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ అత్యంత కీలక సమయంలో పుంజుకుని 7 వికెట్ల తేడాతో రాజస్థాన్‌ను వారి సొంత గడ్డపైనే మట్టికరిపించింది.

226 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీకి కెప్టెన్ కేఎల్ రాహుల్, పాతుమ్ నిశాంక్ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చారు. కేవలం 40 బంతుల్లో 75 పరుగులు చేసిన రాహుల్ ఇన్నింగ్స్ ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించాడు. మరో ఓపెనర్ నిశాంక్ 33 బంతుల్లో 62 పరుగులు చేసి రాహుల్‌కు తోడయ్యాడు. వీరిద్దరూ కలిసి మొదటి వికెట్‌కు కేవలం 10 ఓవర్లలోనే 110 పరుగులు జోడించి విజయాన్ని సులభతరం చేశారు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (18నాటౌట్), అశుతోష్ శర్మ (25 నాటౌట్) అజేయంగా నిలిచి మరో 5 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని పూర్తి చేశారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. గత మ్యాచ్‌లో క్రమశిక్షణారాహిత్యం కారణంగా జరిమానా ఎదుర్కొన్న పరాగ్ ఈ మ్యాచ్‌లో తన బ్యాట్‌తో సమాధానం చెప్పాడు. 50 బంతుల్లో 90 పరుగులు చేసి ఈ సీజన్‌లో తన మొదటి హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. ధ్రువ్ జురెల్ (42), ఫెరీరా (47) మెరుపులు మెరిపించడంతో రాజస్థాన్ భారీ స్కోరు సాధించగలిగింది. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3 వికెట్లు పడగొట్టి ప్రధాన వికెట్లను తీశాడు. "ఈ విజయం ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నమెంట్ ఆశలను సజీవంగా ఉంచింది. 225 పరుగులు చేసినా ఓడిపోవడం రాజస్థాన్ బౌలింగ్ వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. ముఖ్యంగా పవర్ ప్లేలో రాహుల్-నిశాంక్ జంటను విడదీయలేకపోవడం రాయల్స్‌కు భారీ నష్టాన్ని మిగిల్చింది.

# టీమిండియా జోరు

### ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి భారత్




అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన వార్షిక టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సత్తా చాటింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న టీమిండియా టెస్టుల్లోనూ మళ్లీ పుంజుకుంటోంది. గత కొంతకాలంగా టెస్టుల్లో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ తాజా ర్యాంకింగ్స్‌లో ఒక మెట్టు పైకి ఎగబాకడం విశేషం. 131 పాయింట్లతో ఆస్ట్రేలియా తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. 119 పాయింట్లతో దక్షిణాఫ్రికా రెండో స్థానంలో నిలిచింది. గతంలో కంటే మెరుగైన ప్రదర్శనతో టీమిండియా 104 పాయింట్లతో మూడో స్థానానికి చేరుకుంది. 'బజ్‌బాల్' క్రికెట్‌తో దూకుడు ప్రదర్శిస్తున్న ఇంగ్లాండ్ 102 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఐదో స్థానంలో న్యూజిలాండ్ (101) ఉండగా.. ఆ తర్వాత పాకిస్థాన్ (89), శ్రీలంక (86), వెస్టిండీస్ (68), బంగ్లాదేశ్ (67), ఐర్లాండ్ (25), జింబాబ్వే (10) వరుసగా నిలిచాయి. మొత్తం 12 జట్ల జాబితాలో అఫ్గానిస్థాన్ ఒక్క పాయింట్ కూడా సాధించలేక చివరి స్థానంలో ఉంది.

ప్రస్తుతం ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ నాలుగో సీజన్ జరుగుతున్న నేపథ్యంలో... కోచ్ గౌతమ్ గంభీర్-కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు ఈ ఏడాది ఆస్ట్రేలియా, శ్రీలంక, న్యూజిలాండ్‌లతో జరగబోయే టెస్టు సిరీస్‌ల్లో విజయాలు సాధించడం అత్యంత కీలకం. మిగతా జట్ల ఫలితాల ఆధారంగా భారత్ మరోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.



# ఆయుశ్... అదుర్స్!

### థామస్ కప్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన భారత పురుషుల జట్టు

డెన్మార్క్ వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక థామస్ కప్-2026లో భారత బ్యాడ్మింటన్ పురుషుల జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం క్వార్టర్ ఫైనల్‌లో పటిష్టమైన చైనీస్ తైపీతో భారత్ తలపడింది. ఇందులో వరుసగా 3 సెట్లలో గెలిచి.. 3-0 తేడాతో ఘన విజయం సాధించింది. రెండో సింగిల్స్‌లో భారత క్రీడాకారుడు ఆయుశ్ శెట్టి.. ప్రస్తుత ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్ లిన్ చున్-యిపై 21-16, 21-17 తేడాతో గెలుపొందాడు. అంతకు ముందు జరిగిన సింగిల్స్‌లో లక్ష్య సేన్, డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి కూడా గెలవడంతో భారత్ 3-0తో లీడ్‌లోకి వచ్చింది. భారత్ ఈ టైలో పూర్తిగా ఆధిపత్యం చాటుతూ ప్రత్యర్థికి ఏ అవకాశమూ ఇవ్వకుండా విజయం సాధించింది. ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే టైను క్లీన్ స్వీప్ చేసింది. ఇప్పుడు సెమీఫైనల్లో భారత్.. క్వార్టర్ ఫైనల్ 2లో తలపడే ఫ్రాన్స్-జపాన్ మ్యాచ్ విజేతతో తలపడనుంది. ప్రస్తుత ఫామ్‌ను చూస్తే టైటిల్‌పై భారత ఆశలు మరింత బలంగా కనిపిస్తున్నాయి.

# సెల్ఫీ కావాలంటే రూ.100 ఇవ్వాల్సిందే!

### ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ 'చిలిపి' వేషాలు





ఐపీఎల్ 19వ సీజన్‌లో తన విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దిగ్గజాలనే ఆశ్చర్యపరిచిన రాజస్థాన్ రాయల్స్ యువ స్టార్ వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్న ఈ 'చిచ్చరపిడుగు' విమానాశ్రయంలో చేసిన ఒక సరదా పని నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

**అసలేం జరిగిందంటే...**

రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని విమానాశ్రయంలో చూసిన ఇద్దరు చిన్నారులు ఎంతో ఆశగా అతనితో ఫొటో దిగాలని కోరారు. అయితే తన వయసుకి తగిన అల్లరితో ఆ పిల్లలను ఆటపట్టించాలని నిర్ణయించుకున్న వైభవ్.. "బ్రదర్, నేను ఫొటోకి డబ్బులు తీసుకుంటాను.. నిజాయితీగా చెబుతున్నా వంద రూపాయలు ఇస్తేనే ఫొటో దిగుతా" అని గంభీరంగా చెప్పాడు.

స్టార్ క్రికెటర్ స్వయంగా డబ్బులు అడిగేసరికి కంగారుపడ్డ ఆ చిన్నారులు వెంటనే తమ తల్లిదండ్రుల వద్దకు పరుగెత్తుకెళ్లి రూ.200 తీసుకువచ్చి వైభవ్‌కు ఇవ్వబోయారు. పిల్లల అమాయకత్వాన్ని చూసి నవ్వుకున్న వైభవ్... అది కేవలం సరదా కోసమేనని చెప్పి వారితో ఫొటోలు దిగి వారిని ఆనందపరిచాడు. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. "క్రికెట్‌లో స్టార్ అయినా వైభవ్‌లో ఇంకా కుర్రాడి చేష్టలు పోలేదు" అని సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి బౌలర్లను చెడుగుడు ఆడుకుంటున్న వైభవ్... టీమిండియా తదుపరి సూపర్ స్టార్ అనడంలో ఎటువంటి సందేహం లేదు.



# జాంటీరోడ్స్, డుప్లెసిస్, క్లాసెన్‌తో కన్సార్షియం

యూరప్ ఖండంలో క్రికెట్‌ను విస్తరించేందుకు ఈ ఏడాది ఆగస్టు-సెప్టెంబరు మధ్య ఆరు యూరోపియన్ నగరాల్లో నిర్వహించనున్న యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్)లో దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజాలు జాంటీ రోడ్స్, ఫాఫ్ డుప్లెసిస్‌తో పాటు హెన్రిచ్ క్లాసెన్‌తో కూడిన త్రయం.. ఐదో ఫ్రాంచైజీని కొనుగోలు చేయనుంది. ఈ మేరకు కన్సార్షియంగా ఏర్పడ్డ ఈ దిగ్గజాలకు మధుకర్ శ్రీ జతకలిశారు. ఐదో ఫ్రాంచైజీలో ఆయన ఈ త్రయంతో కలిసి మేనేజింగ్ పార్ట్‌నర్‌గా చేరారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ ఈటీపీఎల్‌కు సహ యజమానిగా వ్యవహరిస్తున్నాడు.

చైతన్య రథం
సినిమా
శనివారం 2 మే 2026 X

# ఓటీటీకి ప్రదీప్ ఫస్ట్‌ఫ్లాప్



కోలీవుడ్ వరుస విజయాల సూపర్ హిట్ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా కృతిశెట్టి హీరోయిన్‌గా ఎస్‌జే సూర్య విలన్‌గా దర్శకుడు విగ్నేష్ శివన్ తెరకెక్కించిన ఫ్యూచరిస్టిక్ లవ్ డ్రామా చిత్రమే "లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ". ఎప్పుడో రావాల్సిన సినిమా పలు వాయిదాలు పడుతూ గత నెల థియేటర్స్‌లో విడుదలకి వచ్చింది. కానీ ఈ చిత్రం మాత్రం ప్రదీప్ హిట్ స్ట్రీక్‌కి బ్రేక్ వేసి తనకి ఫస్ట్ ఫ్లాప్‌గా నిలిచింది. మరి థియేటర్స్‌లో ఫ్లాప్‌గా నిలిచిన ఈ సినిమా ఫైనల్‌గా ఓటీటీ రిలీజ్‌కి ఫిక్స్ అయ్యింది. సినిమాను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుని.. మే 6నుంచి అందుబాటులో తెస్తున్నట్టు ప్రకటించింది. సినిమా ఒరిజినల్ తమిళ్ సహా తెలుగు ఇతర పాన్ ఇండియా భాషల్లో కూడా అందుబాటులో ఉండనుంది. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందించగా.. 7 స్క్రీన్ స్టూడియోస్, నయనతారలు నిర్మాణం వహించారు.

# కొరటాలతో బాలయ్య ప్రాజెక్టు




గత కొన్ని రోజులునుంచి టాలీవుడ్‌లో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్న సాలిడ్ బజ్ బాలకృష్ణ, స్టార్ దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్ ప్రాజెక్టు ఉంటుంది. వీరిద్దరి కలయికలో సినిమా అధికారికంగా అనౌన్స్ అవుతుందని వచ్చిన టాక్ నందమూరి అభిమానుల్లో కొత్త ఊపునిచ్చింది. తారక్‌తో దేవర సినిమా తీసి భారీ హిట్ కొట్టిన కొరటాల.. ఈ సినిమా పార్ట్-2 గాప్‌లో బాలయ్య 112వ సినిమా డైరెక్ట్ చేయనున్నారని వచ్చిన టాక్ క్రేజీగా మారింది. అయితే ఫైనల్‌గా దీనిపై మేకర్స్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసారు. ఇది మాత్రం అభిమానులకి గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఇక ఈ సినిమాని కూడా దేవర మేకర్స్ యువసుధ ఆర్ట్స్ వారే నిర్మాణం వహిస్తుండడం విశేషం. వారితోపాటుగా ఎస్‌ఎల్‌వి సినిమాస్ కూడా నిర్మాణం వహిస్తున్నారు. సో బాలయ్యతో కొరటాల ఎలా ప్లాన్ చేశారో చూడాలి. ఈ సినిమా షూట్ అతి త్వరలోనే మొదలు కానుంది.

# ఓటీటీ స్ట్రీమింగ్‌కు రాకాస

హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జోడీగా దర్శకురాలు మానస శర్మ తెరకెక్కించిన సాలిడ్ హారర్ కామెడీ సినిమానే రాకాస. చిన్న సినిమా అయినా మంచి నిర్మాణ విలువలతో ఆడియెన్స్‌ని ఇంప్రెస్ చేసింది. ఇలా థియేటర్స్‌లో ఆకట్టుకున్న ఈ సినిమా ఫైనల్‌గా ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఇక ఈ సినిమా నేటినుంచి దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చేసింది. సో అప్పుడు మిస్ అయ్యినవారు ఉంటే ఇప్పుడు చూడొచ్చు. ముఖ్యంగా హాలిడేస్‌లో




పిల్లలతో కలిసి ఓటీటీలో చూడాలి అనుకునేవారికి రాకాస మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి నిహారిక కొణిదెల, జీ స్టూడియోస్ నిర్మాణం అందించారు.




# పెద్ది: కొత్త డేట్ ఇచ్చేశాడు!

రామ్‌చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' విడుదలపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. ఈ చిత్రాన్ని 2026 జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. వేసవి సెలవుల కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా, జూన్ మొదటివారంలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న చిత్రంలో రామ్‌చరణ్ ఒక పవర్‌ఫుల్ రెజ్లర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఈ సినిమాలో చరణ్ సరసన జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సహకారంతో వృద్ధి సినిమాస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. జూన్ 4న థియేటర్లలో 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని సినీవర్గాలు భావిస్తున్నాయి.

# ఫ్యామిలీమ్యాన్ మేకర్స్‌తో సల్మాన్

సల్మాన్ ఖాన్ త్వరలో విభిన్నమైన యాక్షన్ ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నట్టు తెలుస్తుంది. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ'వంటి బ్లాక్‌బస్టర్ వెబ్ సిరీస్‌ల సృష్టికర్తలు రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో సల్మాన్ ఒక భారీ బడ్జెట్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 2026 అక్టోబర్‌లో ప్రారంభం కానున్నట్లు టాక్ నడుస్తుంది. ఈ చిత్రం ఒక హై-కాన్సెప్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుంది. సల్మాన్ ఖాన్‌ను మునుపెన్నడూ చూడని రీతిలో ఒక శక్తివంతమైన సూపర్ హీరో పాత్రలో చూపించబోతున్నారు. హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ నటించిన 'హ్యాంకాక్' తరహాలో, సూపర్ హీరో ఎలిమెంట్స్‌కు కాస్త కామెడీని జోడించి ఈ కథను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విజువల్ ఎఫెక్ట్స్‌పై దర్శకులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈభారీ చిత్రాన్ని అతుల్ అగ్నిహోత్రి



నిర్మిస్తుండగా, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా ప్రాజెక్టులో భాగస్వామి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల ఈ సినిమా పాన్-ఇండియా స్థాయిని దాటి గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుంటోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీపైడిపల్లి మరియు ప్రముఖ నిర్మాత దిల్ రాజు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే, రాజ్ అండ్ డీకే సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# అలాంటివాళ్లు.. ఫిల్మ్‌మేకర్లుగా కష్టం

లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నేటితరం యువ దర్శకులకు, భవిష్యత్ ఫిల్మ్ మేకర్స్‌కు అత్యంత విలువైన సందేశాన్ని అందించాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఇప్పుడున్న యువ దర్శకులకు వారిమీద వారికి నమ్మకం లేదని తెలిపాడు. "ఒక యువ దర్శకుడు నా దగ్గరికి వచ్చి తన కథను చదవమని చెప్పాడు. అందులో నేను తప్పు ఉంది అంటే, అతడు కూడా తప్పులున్నాయని అంటున్నాడు. నేను బాగుంది అంటే బాగుందంటున్నాడు. ఇది కాదు దర్శకుడు అంటే. ఇలాంటి వారు అసలు ఫిల్మ్ మేకర్‌గా పనికిరారు" అన్నారు. ఒక ఫిల్మ్ మేకర్‌కి ఉండాల్సిన అతిముఖ్యమైన లక్షణం తన ఆలోచనపై తనకుండే అచంచలమైన నమ్మకం అని ఆయన స్పష్టం చేశారు. సినిమా రంగంలో అడుగుపెట్టే వారు పదిమంది మాటలకు ప్రభావితం కాకుండా, తమ విజన్‌పట్ల స్పష్టతతో ఉండాలని సూచించారు. ఆదిత్య 369, పుష్పక విమానంలాంటి సినిమాలు తీసినంత మాత్రాన నేను ఏంచెప్పినా గుడ్డిగా ఫాలో అవ్వొద్దని తెలిపాడు. ప్రస్తుతం 94 ఏళ్ల వయసులో కూడా నిరంతర విద్యార్థిగా ఉంటూ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న సింగీతం, యువత ఎప్పుడూ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. సినిమా అంటే కేవలం ఫార్ములాలు మాత్రమే కాదని, బడ్జెట్‌కంటే క్రియేటివిటీకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇదే ఉత్సాహంతో ఆయన తన 61వ సినిమాను వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై నాగ అశ్విన్ నిర్మాణంలో ప్రారంభించబోతుండటం విశేషం. దేవి శ్రీ ప్రసాద్ సంగీత సారథ్యంలో రానున్న ఈ చిత్రం ద్వారా, వయసు అనేది కేవలం అంకె మాత్రమేనని, నూతనోత్సాహంతో అడుగులు వేయాలని ఆయన మరోసారి నిరూపిస్తూ అప్‌కమింగ్ మేకర్స్‌కు ఆదర్శంగా నిలుస్తున్నారు.

